# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 27-02-2024 | సంపుటి: 16 సంచిక: 342 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799


ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు


Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జ్ఞానవాపి సెల్లారులో పూజలు

**కిందికోర్టు తీర్పును సమర్థించిన అలహాబాద్ హైకోర్టు**



అలహాబాద్,ఫిబ్రవరి26: వారణాసి జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా దిగువ న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ను

మిగతా 2లో..

## రమణ దీక్షితులుపై వేటు

**9వేల మందికి జీతాలు పెంపు**
**ఏటా ఫిబ్రవరి 24న తిరుపతి ఆవిర్భావ దినోత్సవం**
**జయవిజయుల దర్వాజాలకు తాపడం కోసం 1.69కోట్లు**
**నడకదారిలో వీనులవిందుగా నిత్య సంకీర్తార్చన**
**టీటీడీ బోర్డు కీలక నిర్ణయాలు**



తిరుమల,ఫిబ్రవరి26: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై పాలకమండలి

మిగతా 2లో..








# రైల్వే స్టేషను అభివృద్ధికి ప్రధాని శంకుస్థాపన

**1500 వెంచర్‌లతో 500 రైల్వే స్టేషన్ల అనుసంధానం**

## జాతికి అంకితం చేసిన ప్రధాని

హైదరాబాద్ పిబ్రవరి 26, (ప్రజా జ్యోతి) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు దేశవ్యాప్తంగా రూ.41 వే ల కోట్ల విలువైన మౌళిక సౌక ర్యాల కల్పన ప్రాజెక్టులకు వీడి యో కాన్ఫరెన్సు ద్వారా శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు, జా తికి అంకితం చేశారు. దేశ వ్యా ప్తంగా లక్షల మంది ప్రజలు విక సిత్ భారత్, వికసిత్ రైల్వేలు, కార్యక్రమంతో 500 రైల్వే స్టేషన్ లు1500 వెంచర్ లతో అను సంధానించబడ్డారు. ఇదే సమ యంలో, సోమవారం బేగంపేట రైల్వే స్టేషనులో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా.తమిళి సై సౌందరరాజన్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, పార్ల మెంటు సభ్యులు, రాజ్యసభ డా. కె. లక్ష్మణ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం బర్తేష్ కు మార్ జైన్ లు పాల్గొన్నారు.

మిగతా 12లో..

## ఖమ్మం నుంచే పోటీ చేస్తా

**గత ఎన్నికల్లో నాకు అన్యాయం చేశారు**
**కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ప్రకటన**

హైదరాబాద్,ఫిబ్రవరి26: రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎంపీ టికెట్ల కోసం చాలా మంది నాయకులు పోటీ పడుతున్నారు. ఆయా ఎంపీ నియోజకవర్గాల్లో ఆశావహులు టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మహబూబ్‌నగర్

మిగతా 12లో..



## 200లోపు యూనిట్లన్నింటికీ
# జీరో బిల్

**నేటి నుంచే మరోరెండు పథకాలు ప్రారంభం**
**మొత్తం బిల్లు వినియోగదారుడు కట్టాలి**
**బ్యాంకు ఖాతాలో జమచేయనున్న సర్కారు**
**నేటి ప్రియాంక పర్యటన రద్దు**

**రెండు పతకాలు సిఎం చేతులమాదుగా ప్రారంభం**


హైదరాబాద్,ఫిబ్రవరి26: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి మరో రెండు గ్యారెంటీలను ప్రారంభించ నుంది. ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఆమె పతకాలను ప్రారంభిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. చేవెళ్లలో సబ్సిడీ సిలిండర్‌తోపాటు గృహావస రాలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా అందించే గృహలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 12లో..







# అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్లు కల్పించాలి

- ▶▶ సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా
- ▶▶ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం

మంచిర్యాల, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి బ్యూరో):




అంగన్వాడి హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్లు కల్పించాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్ కార్యాలయంలోని ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ హెల్పర్ల సమస్యలను పరిష్కరిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రభు త్వం స్పందించి పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు. అంగన్వాడీ హెల్ప ర్లు అమృత, స్వాతి మాట్లాడుతూ, గత 20 సంవ త్సరాల నుండి తాము అంగన్వాడి హెల్పర్లుగా పని చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పదవ తరగతితో ప్రమోషన్లు తీసుకుంది కానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్లకు ఇంటర్మీడియట్ అర్హత పెట్టడం సరైనది కాదని, దీనివల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాది మంది అంగన్వాడి హెల్పర్లు నష్టపోతారని అన్నారు. ఇప్పటివరకు విద్య అర్హత ఎస్ఎస్సి పెట్టి ఉన్నపలంగా రెగ్యులర్ ఇంటర్ ఉండాలంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిం చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర అనేక రాష్ట్రంలో ఎస్ఎస్సి ప్రకా రం హెల్పర్లకు ప్రమోషన్ ఇస్తు న్నారని, పాత పద్ధతి ద్వారానే ఎస్ఎస్సి అర్హత ప్రకారమే ప్రమో షన్ సౌకర్యం కల్పించాలని, ప్రమోషన్ వయసు 50 సంవ త్సరాలు పెంచాలని, కనీస వేత నం 26,000 చెల్లిం చాలని, జీవితంలో సగం పెన్షన్, ఉద్యోగ భద్రత, సౌకర్యాలు కల్పించా లని, శిథిలావస్థలో ఉన్న కేంద్రా లను తొలగించి, కొత్త నిర్మాణాలు చేపట్టాలని, బెనిఫి షర్లకు అందు బాటులో అంగన్వా డి కేంద్రాలు నిర్మాణం చేపట్టా లని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ట్రాన్స్ఫర్లు, ప్రమో షన్ల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని, ఇతర సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రకాష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు విరోనిక, రాజేశ్వరి, అంగన్వాడీ, హెల్పర్లు స్వరూప, స్వాతి, లావణ్య, స్వరూప, మధులత, అనూష, పద్మ, అమృత, స్రవంతి, కౌసల్య, మీనాక్షి, శారద తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయిలో విజయ విద్యార్థుల ప్రతిభ

నిర్మల్ ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి )



వివిధ పోటీ పరీక్షలు మరియు క్రీడలలో విజయం సాధించిన విజయ విద్యార్థులకు పాఠశాల యజమాన్యం ఘనంగా అభి నందన సభ నిర్వహించారు.శ్రీనివాస రామానుజన్ ఫౌండే షన్,హైదరాబాద్ వారు ఇటీవల నిర్వహించిన మ్యాథ్స్ మరియు సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలలో విజయ స్కూల్ 30 మంది విద్యార్థులు పాల్గొని,వారిలో ఏ.విగ్నే ష్(3వ), ప్రద్యు మ్న(4వ) రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు వారి తోపాటు మిగతా విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాం కులు సాధించారు.ర్యాంకులు సాధిం చిన విద్యార్థులకు రవీం ద్రభారతిలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ ఆఫీసర్ జయప్రకాష్ నారా యణ్ చేతుల మీదుగా మెమోంటోలు అందజేయడం జరిగిం ది.విశ్వం ఎడ్యుటేక్, స్కూ ల్ ల్యాబ్ ,హైదరాబాద్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పరీక్షలో ముగ్గురు విజయ స్కూల్ విద్యార్థులు ఎం.శ్రీతేజ్,పి.మహేష్,పి.శ్రీయాన్ రాష్ట్రస్థా యిలో ప్రథమ మరియు ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వ హించిన జాతీయ స్థాయి టాలెంట్ టెస్ట్ లో అండర్ 16 విభా గంలో గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో విజయ స్కూల్ విద్యార్థులుబి.షారొన్ మరియు సాత్విక పాల్గొని జాతీయస్థాయి మెరిట్ సర్టిఫికేట్ సాధించారు. స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా వారు,రాజస్థాన్ లో నిర్వహించిన 67 వ జాతీయస్థాయి పాఠశాల క్రీడలు అండర్ 17 సాఫ్ట్ బాల్ విభాగంలో టి.రామ్ చరణ్ మరియు శ్రీనిత్ పాల్గొని జాతీయస్థాయి మెరిట్ సర్టిఫికేట్ సాధించారు.తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్లో విజయ స్కూల్ విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నల్ల ఇంద్రకరణ్ రెడ్డి మా ట్లాడుతూ "విద్యార్థులు అన్ని రంగాల్లో పురోగతి సాధిం చడం వలన దేశం అన్ని రంగాల్లో ముందుకెళుతుందని పేర్కొ న్నారు."ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అంబా రాణి ,నిర్మల్ జిల్లా ఒలింపిక్ కమిటీ చైర్మన్ అయ్యన్న గారి భూమయ్య , కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం ,ట్రెజ రర్ ఆడెపు సుధాకర్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి ,ఆమేడ కిషన్ ప్రిన్సిపల్ సామ మోహన్ రెడ్డి , ఉపాధ్యా యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 26, (ప్రజా జ్యోతి)



ప్రజావాణిలో వచ్చిన అర్జీలు పరిశీలించి పరిష్కరించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రా హుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజా వాణి దరఖాస్తులను జిల్లాపాలనాధికారి రాహుల్ రాజ్ వివి ధ మండలాల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరిం చారు.ఈ సందర్భంగా ఆయన వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 దరఖాస్తులు స్వీక రించి సంబంధిత అధికారుల కు ఇస్తూ అర్జి దారుని సమస్య లను తక్షణమే పరి ష్కరించా లని ఆదేశించారు. ప్రజావాణి లో శిక్షణ సహాయ కలెక్టర్ వికా స్ మెహతో, వివిధ శాఖల జి ల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్

ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 26, (ప్రజాజ్యోతి)



పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాల నాధికారి రాహుల్ రాజ్ నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వచ్చేనె ల మార్చి 3 న ( పోలియో ఆది వారం) నుండి మూడు రోజుల పాటు అప్పుడే పుట్టిన చిన్నా రుల నుండి ఐదేళ్ళ లోపు (0-5) సంవత్స రాలు పిల్లలకు దేశవ్యాప్తంగా పోలియో చుక్క లు వేయడం జరుగుతుందని, ఈ సందర్భ ంగా జిల్లా లో 0-5 పిల్లలు ప్రతీ ఒక్కరికీ పల్స్ పో లియో చుక్కలు వేసేలా ము ఖ్యంగా స్లమ్ఏరియాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని అధికారు లను ఆదే శించారు. గ్రామాల్లో, వార్డులలో టాంటాం వేయించి, అర్హులైన పిల్లలను గుర్తించి మార్చి 3 న ఆదివారం నాడు అందరూ పల్స్ పోలియో చుక్క లు వేసుకునేలా చర్యలు చేప ట్టాలని అన్నారు.3న ఆదివారం కావడం తో సెలవుదినం గా అనుకోవద్దని, అంగన్వాడీ టీచర్స్, సూపర్వైజర్ లు అం దుబాటులో ఉండి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వే యించాలని తెలిపారు.జిల్లాలో మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్ర మంలో సంబంధిత శాఖల అధికారులు సమ న్వయంతో విధులు నిర్వ హించాలని, అపుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్క లు వేయించాలని అన్నారు. జి ల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులు 77, 155 మంది ఉన్నారని తెలిపారు. అర్బన్ ఏరియాలో 81, రూరల్ ఏరి యా లో 420, ట్రైబల్ ఏరియా లో 301 మొత్తం 802 పోలి యో కేంద్రాలను ఏర్పాటు చే యడం జరిగిందన్నారు. ఈ కా ర్యక్రమానికి విస్తృత ప్రచారం గావించాలని బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లు, పట్టణ ముఖ్య కూడళ్ల లోకేంద్రాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఆశ, ఏ.ఎన్,ఎం, అంగన్వాడీ సిబ్బంది, మహిళ సంఘాలు, సంబంధిత శాఖల అధికారులు కార్యక్రమ నిర్వహ ణలో చురుగ్గా పాల్గొనాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాలు, సంచార జాతులు, ఇటుకబట్టీలు, నిర్మాణ స్థలాల లోని చిన్నారులకు తప్పనిసరి గా పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 3 న పల్స్ పోలియో చుక్కల కా ర్యక్రమం అనంతరం మరుసటి, రోజు 4, 5 తేదీలలో రెండు రోజులు ఇంటింటి సర్వే నిర్వ హించి పోలియో చుక్కలు వేసు కోని మిగిలిన వారికి పల్స్ పోలి యో చుక్కలు వేయాలని, ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా ని ర్వహించి విజయవంతం చే యాలని అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, సంబంధిత అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీఐ ఆద్వర్యంలో 26 నుంచి మార్చి 1 వరకు
# ఆర్థిక, అక్షరాస్యత వారోత్సవాలు



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 26, (ప్రజాజ్యోతి)

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆద్వర్యం లో 26 నుం డి మార్చి 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వా రో త్స వాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా పాలనాది కారి రాహుల్ రాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ బ్యాంకులు, విద్యా సంస్థ లు ఈ కార్యక్రమంలో పాల్గొం టున్నాయని ఆన్నారు. మంగళ వారం ఆదిలాబాద్ లో ని ఇంది రా ప్రియ దర్శిని స్టేడి యంలో ఉ దయం 7.00 గంటలకు జిల్లా పాలనాధి కారి ఆద్వ ర్యం లో 2 కె రన్ నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, బ్యాంకర్లు అందరూ హాజరు కావాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కే.భాస్క ర ప్రసాద్ తెలిపారు. 28 న ఉదయం 11.00 గంటలకు ఆర్థిక అక్ష రాస్యత శిబిరం డిగ్రీ కళాశాలలో, మున్సిపల్ కార్యా లయం పక్క న, ఆదిలాబాద్ లో నిర్వహించడం జరుగుతుం దని అన్నారు.అనంతరం జిల్లా పాలనాధికారి ఎల్ డి ఎం, ఇత ర అధికారులతో కలసి పోస్టర్, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు, తదితరులు పా ల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి చర్యలు

ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి)

గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకుంటు న్నామని ఐటిడిఏ డిడి దిలీప్ కుమార్ తెలిపారు. సోమవారం ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజ న ప్రజలు తమ సమస్యలను పరిష్కరిం చాలంటూ అర్జీలను సమర్పించారు. తలమడుగు మండలం దుర్గపూర్ గ్రామానికి చెందిన నైతం రమణ తనకు బోరుబావి ఇప్పించాలని, గుడి హత్నూర్ మండలం మన్నూర్ గ్రామానికి చెందిన కనక లాలు రామ్ ఇల్లు మంజురు కల్పించా లని, ఆదిలాబాద్ మండలం అంఖాపూర్ గ్రామానికి చెందిన సిడం సచిన్ ఏడ్లజత కావాల ని, తలమడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తుకారాం జనరల్ స్టోర్ కలిపిం చాలని కోరారు. పింఛన్, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూ రు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరి ష్కరిం చాలంటు ప్రజలు దర ఖాస్తులు సమర్పించారు. సమ స్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిడి సూచించారు. ఈ ప్రజావాణిలో ఎపిఓ కనక భీంరావు , ఏడి యం %డ% హెచ్ ఓ కుమ్ర బాలు, ఏఓ రాంబాబు, ఎపిఓ పివిటిజి ఆత్రం భాస్కర్, పిఎచ్ఓ సందీ ప్, జెడిఎం నాగభూషణం, ప్రి న్సిపాల్ మెస్రం మనోహర్, డిపి ఓ ప్రవీణ్, అధికారులు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# నేతకానీల కుల ధృవీకరణ పత్రాన్ని సవరించండి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు

మంచిర్యాల, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి బ్యూరో):-



నేతకాని కులుస్తులకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు అన్ లైన్ లో నేతకాని కి బదులుగా నెట్ కాని గా వస్తుందని, దీనిని సవరిం చాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు వినతిపత్రం అంద జేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 20 లక్షల పై చీలుకు నేత కాని కులస్తులు ఉన్నారని, వారు కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకుంటే అన్ లైన్ లో నేతకానీ బదులుగా నెట్ కానీ వస్తుందన్నారు. దీంతో పిల్లల పాఠ శాల, కళాశాలలో కుల ధృవీకరణ పత్రంలో నెట్ కానిగా,టిసి లలో మాత్రం నేతకానీ గా రాస్తున్నారని, రెండిటికి తేడా ఉండటం వలన విద్యార్థుల భవిష్యత్తు ఆగామ్య గోచరంగా ఉందని వివరించారు. చదువుకునే విద్యా ర్థులకు, ప్రభుత్వ ఉద్యోగం పొందాలనుకునే వారికి దీంతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపా రు. నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు ఆన్లైన్లో హెచ్ఏ పదాలు రావడంలేదని సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు సవరించి, నేతకానీ గానే కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కొండగొర్ల శ్రీనివాస్, కామెర దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ పాలకపక్షం డిమాండ్.

నిర్మల్ ఫిబ్రవరి 26 ( పజాజ్యోతి )



సోమవారం రోజు ఐకేపీ మెప్మా సుభాష్ డిఎంసీ అవినీతి అధికారి పై చర్యలు తీసుకోవలని పాలక పక్షం మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ , కౌన్సిలర్స్ కలిసి నిర్మల్ పురపాలక సంఘ కమీషనర్ సివిఎన్ రాజు కి పిర్యాదు చేయడం జరిగింది. పూర్తి క్షేత్రస్థాయి లో పూర్తి విచారణ జరిపిం చి శాఖ పరమైన చర్యలు తీసువాలని డిమాండ్ చేయడం జరిగింది.

# రక్తదానం చేసిన యువకుడు

నేరడిగొండ ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ):



మండల కేంద్రంలోని లక్ష్మీ టిఫిన్ సెంటర్ నడుపుతున్న యువకుడి కుమార్తె రక్తహీనతతో బాధపడు తున్న కీర్తన,కు రక్తం అత్యవసరంగా అవసరం పడ్డందున, ఆస్పత్రికి వెళ్లగా నిర్మల్ బ్లడ్ బ్యాం కులో రక్తం నిల్వలు లేకపోవడంతో, తండ్రి అ మ్మాయి బాధను చూడలేక సామాజి క కార్యకర్త సాబ్లే సంతోష్ సింగు కు విషయం చెప్పడంతో, రక్తదాతల కోసం చారవాణిలో పరిస్థితిని వివరిం చగా,రోల్ మామడ గ్రామానికి చెందిన నోలా గంగా సింగ్, అనే యువకుడు స్పం దించి ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశాడు,యువకుడిని రక్తదానం చేసి మానవ త్వాన్ని చాటుకున్నాడు, అని పలువురు అభినందించారు.

### అమృత్ భారత్ స్టేషన్ క్రింద గద్వాల రైల్వే స్టేషన్ ఎంపిక

# మనకు వరం : ఎంపీ రాములు



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 26 :

జోగులాంబ గద్వాల రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ క్రింద ఎంపిక కావడం శుభపరిణామమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి. రాములు అన్నారు. సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ నుండి వర్చువల్ గా 554 రైల్వే స్టేషన్ ల పునరాభివృద్ధికి మరియు 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిస్ / అండర్ పాస్ లు పనులు ప్రారంభించగా గద్వాల రైల్వే స్టేషన్ లో నాగర్ కర్నూల్ ఎంపీ రాములు , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ మునిసి వెంకటేశ్వర్లు,రైల్వే అధికారులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభ దృశ్యాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ రాములు మాట్లాడుతూ, అమృత్ భారత్ స్టేషన్ క్రింద గద్వాల రైల్వే స్టేషన్ ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. రూ.9.49 కోట్లు గద్వాల రైల్వే స్టేషన్ కు మంజూరు చేయడం పట్ల ప్రధానమంత్రి కి అభినందనలు తెలిపారు. దేశంలోని 554 రైల్వేస్టేషన్లో ఎంపికైన గద్వాల రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. గద్వాల రైల్వే స్టేషన్ కు 100 ఎకరాల స్థలం ఉన్నదని అట్టి స్థలం వృధా కాకుండా ప్రజోపయోగమైన పనులు చేయాలని రైల్వే అధికారులకు సూచించారు. గద్వాల రైల్వే స్టేషన్ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని ఇక్కడి ప్రజలు కష్టపడి పని చేస్తారని ఎంపీ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధికి పని చేస్తున్నారని తాను ఎంపీ అయ్యాక పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేసినట్లు తెలిపారు. శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోని 554 రైల్వేస్టేషన్లో గద్వాల ఒకటి కావడం , అభివృద్ధి జరగడం సంతోషించదగ్గ విషయం అన్నారు. గద్వాల రైల్వే స్టేషన్లో 20 కొత్త రైళ్లు నడుస్తున్నాయని ప్రతి రైలు ఇక్కడ ఆపే విధంగా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 2013లో రాయిచూర్ లైన్ పూర్తి అయ్యిందని, డోన్ వరకు



డబ్లింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్కడ లేని విధంగా గద్వాల రైల్వే స్టేషన్ కు మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ 100 ఎకరాల స్థలం ఇచ్చారని అట్టి స్థలంలో కంప చెట్లు తొలగించి సుందర ప్రదేశంగా తీర్చిదిద్దాలని కోరారు. గద్వాల రైల్వే స్టేషన్ అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు దాదాపు రూ.9.49 కోట్ల నిధులు కేటాయించడం పట్ల ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వికాసిత భారత్, వికసిత రైల్వే అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాసం, డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డివిజనల్ రైల్వే అధికారి అరుణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లలో ప్రధాన ద్వారంతో పాటు ప్రయాణ ప్రాంగణం, స్టేషన్ లోపల, పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం, ప్రయాణికులకు అణువుగా ఉండే సమాచార సూచికలు వృద్ధి చేయడం, వెయిటింగ్ హాల్స్, టాయిలెట్స్, లిఫ్ట్ లు ,ఎస్కలేటర్లు, వన్ స్టేషన్- వన్ప్రొడక్ట్ దుకాణాలు, ట్రాఫిక్ వసతులు, మెరుగైన లైటింగ్ , అప్ గ్రేడ్ పార్కింగ్, దివ్యాంగులకు అను కూలమైన మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయ డం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, రైల్వే స్టేషన్ మాస్టర్, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు,

# చిన్నారెడ్డికి ప్లానింగ్ బోర్డు రావడం పట్ల మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)

మాజి మంత్రి. చిన్నా రెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు రావడం పట్ సోమవారం శ్రీపంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు యాదవ్ ఆధ్వర్యంలో 501 టెంకాయలతో మొక్కుబడి తీర్చుకున్నారు. ఈకార్యక్రమ%శీ%లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ తెరపైకి అవిశ్వాసం

**వనపర్తి పురపాలికలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్ల తిరుగుబాటు**

**చైర్మన్, వైస్ చైర్మన్ లపై జిల్లా కలెక్టర్ కు అవిశ్వాసం నోటీస్**

**23మంది కౌన్సిలర్లు అవిశ్వాసంపై సంతకాలు**



వనపర్తి ప్రతినిధి , ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):
వనపర్తి మునిసిపాలిటీలో అవిశ్వాసం మళ్లీ తెరపైకి వచ్చింది.గత నెల 4న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి,మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి అసమ్మతి కౌన్సిలర్లతో సమావేశమై రాజీ కుదుర్చగా..కొన్నాళ్లు స్తబ్దుగా ఉన్న కౌన్సిలర్లు మళ్లీ తమ అసమ్మతి వాదాన్ని వినిపిస్తున్నారు. ప్రధానంగా చైర్మన్, వైస్ చైర్మన్ దిగిపోవాలని.. తమలో ఇద్దరిని కొత్తగా చైర్మన్, వైస్ చైర్మన్ చేసుకుంటామని ఘంటాపథంగా చెబుతున్నారు.మునిసిపాలిటీ లో బీఆర్ఎస్ సభ్యులు ప్రస్తుతం 23 మంది ఉన్నారు. మొత్తం సభ్యుల సంఖ్య 33 కాగా.. అందులో బీఆర్ఎస్ నుంచి 25 మంది, కాంగ్రెస్ నుంచి ఐదుగురు, బీజేపీ నుంచి ఇద్దరు, టీడీపీ నుంచి ఒకరు విజయం సాధించారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు సత్యంసాగర్, విబూది నారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. దీంతో బీఆర్ఎస్ బలం 23కు పడిపోయింది. కొన్నాళ్లుగా చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌పై అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లు. .సంక్రాంతికి ముందే అవిశ్వాసంవైపు అడుగులు వేశారు. ఒకసారి మాజీ మంత్రి ఇంటి వద్ద, మరోసారి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, మాజీ ఎంపీ ఇద్దరూ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు.గతంలో ఒకటిరెండు సార్లు ఇలాగే కౌన్సిలర్లు సమావేశమైనా.. అప్పట్లో అవిశ్వాస తీర్మానానికి సమయం కాకపోవడంతో స్తబ్దుగా ఉండిపోయారు.పాత పాలకవర్గానికి అప్పట్లో నిరంజన్‌రెడ్డి మద్దతు ఉండటంతో ఆయన చెప్పినట్లు నడుచుకున్నారు. డిసెంబరులో వనపర్తి అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ విజయం సాధించడం..అవిశ్వాసానికి సమయం కూడా దగ్గరపడటంతో కౌన్సిలర్లంతా సిద్ధమయ్యారు. కానీ అందులో ఎవరు చైర్మన్ కావాలి? ఎవరు కావొద్దు అనే విషయాల్లో సామాజిక వర్గాల కూర్పుతో సమస్య ఏర్పడింది. తెలంగాణ భవనలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి ఏం చెబితే అదే చేస్తామన్నట్లు చెప్పి వచ్చారు. తర్వాత అంతా సైలెంట్ అయిపోయారు. .సోమవారం మళ్లీ చైర్మన్, వైస్ చైర్మన్, మిగతా 8మంది కౌన్సిలర్లు మినహా కౌన్సిలర్లంతా అవిశ్వాసం కోసం సంతకాలు చేసి కలెక్టర్. తేజస్ నంద్ లాల్ పవర్ కు నోటిస్ అందజేయడం చర్చనీయాంశంగా మారింది.

### 23 మంది సంతకాలతో కలెక్టర్ కు అవిశ్వాస నోటిస్

బీఆర్ఎస్ సభ్యు లు 23 మంది కాగా.. కాంగ్రెస్ నుంచి 9మంది, టిడిపి నుంచి ఒకరు ఉన్నారు .అయితే మున్సిపల్ చైర్మన్, వైస్ ఛైర్మెన్లపై బిఆర్ఎస్ లో ఉన్న 23మందిలో 6మంది మినహా 15, కాంగ్రెస్, టిడిపి నుంచి 10మందిలో 8మంది కలిపి మొత్తం 23మంది సంతకాలతో కలెక్టర్. తేజస్ నంద్ లాల్ పవర్ కు అవిశ్వాస నోటిస్ అందజేశారు. ఇప్పటికే మూడుసార్లు అవిశ్వాసంపై వాయిదా పడటంతో చేసేదేమి లేక ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

### అవిశ్వాసం నెగ్గాలంటే కచ్చితంగా 2/3 మెజారిటీ

మునిసిపాలిటీలో అవిశ్వాసం నెగ్గాలంటే కచ్చితంగా 2/3 మెజారిటీ అవసరం. ప్రస్తుతం బీఆర్ఎసకు చెందిన 15 మంది సభ్యులు సంతకాలు చేయగా..టిడిపి, కాంగ్రెస్ నుంచి మరో 8మంది సంతకాలు చేశారు.గతంలో అవిశ్వాసం పెట్టడం కోసం కసరత్తు చేసినప్పుడు ప్రస్తుత అసంతృప్త కౌన్సిలర్లు కాంగ్రెస్ మద్దతు కోరారు. కాంగ్రెస్ మద్దతుతో 23మంది కౌన్సిలర్లు అవిశ్వాసంపై మద్దతుగా నిలిచారు.ఎలాగోలా 2/3పద్ధతి ప్రకారం అవిశ్వాసం కోసం 22మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం ఉండగా, 23మంది మద్దతుగా నిలవడం చర్చకు దారితీసింది.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి):

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబం ధించిన ప్రజావాణి ఫిర్యాదులు,జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష క్రించాలని ఆదేశించారు.ప్రజావాణి సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఈరోజు ప్రజావాణికి మొత్తం 62 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. కార్యక్రమంలో సీపీ వో జే వెంకట రమణ,జడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి అందుబాటులో కి రావడం

# ప్రజలకు మేలు జరుగుతుంది

: ఎమ్మెల్యే యెన్నం




మహబూబ్ నగర్ ఫిబ్రవరి 26 ( ప్రజాజ్యోతిబ్యూరో )

అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి అందుబాటులోకి రావడం ప్రజలకు మేలు జరుగుతుందని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని అప్పన్న పల్లి దగ్గర నిర్మించిన అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి ని ఆయన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ బ్రిడ్జి వల్ల వాహన దారులకు మరియు పాదచారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుందనీ ఇంతకు ముందు ఒకే మార్గం ఉండడం వల్ల వాహన చోదకులు కాస్త ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొనే వారని, ఇక నుంచి ఆ పరిస్థితి ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు, హనీఫ్ అహ్మద్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిన మహబూబ్ నగర్ వైఎస్సార్ తెలంగాణ పార్టీ

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 26
( ప్రజాజ్యోతి బ్యూరో )

మహబూబ్ నగర్ జిల్లా వైఎస్సార్ టిపి ప్రదాన కార్యదర్శి మహ్మద్ వాజిద్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహ్మద్ హైదర్ ఆలీ, మండల అధ్యక్షుడు జహంగీర్, నాయకులు కార్యకర్తలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి వైఎస్సార్ టిపి పార్టీ సహకరించిందని, ఈ మధ్యనే వైఎస్ ఆర్ టి పార్టీ ని ఆ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేసారని ఆయన గుర్తు చేశారు, ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా లోని వైఎస్ ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం సంతోషంగా ఉంది అని, వీరి చేరికతో పార్టీకి బలం చేకూరుతుందన్నారు. అందరినీ కలుపుకొని క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు పనిచేయాలి అని ఆయన నూతనంగా పార్టీ లో చేరిన నాయకులకు కార్యకర్తలకు సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




### కేంద్ర ప్రభుత్వ పథకాలను

# ఇంటింటికి చేర్చాలి




మహబూబ్ నగర్ ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )

ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా కార్యాలయం లో సోమవారం కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ది దారులతో ఇంటరాక్షన్ పై పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిరుపేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, పార్లమెంట్ ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి బెనిఫిషియర్ ని పార్టీ కార్యకర్తలు కలవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అమలు కావాలంటే, పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. తెలంగాణలో బీజేపీ కి 12 సీట్లు ఖాయం అంటూ అన్ని సర్వే లు చెబుతున్నాయన్నారు. పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వచ్చే మూడు నెలలు ఒక టాస్క్ లా తీసుకొని పని చేయాలన్నారు. రేషన్ బియ్యం కేంద్రం లోని మోదీ ప్రభుత్వం ఇస్తుంటే కాంగ్రెస్ రేషన్ షాపుల ముందు బోర్డులు పెడుతోంది ఇలాంటివాటిని అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, దేవరకద్ర అసెంబ్లీ ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి తో పాటు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ కి ఆహ్వానం

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 26



: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అలంపూర్లో ఈ నెల 22 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా సోమవారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, దేవస్థానం ఈవో పురేందర్ కుమార్ కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఐదవ శక్తిపీఠమై నటువంటి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతుండడంతో ఎన్నికల ముందు బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందని సీఎంకు గుర్తు చేశారు. మాహ శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను తప్పకుండా రావాలని కోరడం జరిగిందని ఆలయ సి బ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ శర్మ ,సీనియర్ అసిస్టెంట్ చంద్రయాచారి, సిబ్బంది వినయ్, తదితరులు ఉన్నారు.

# అమృత్ భారత్ రైల్వేస్టేషన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 26

( ప్రజాజ్యోతి బ్యూరో )

అమృత్ భారత్ రైల్వేస్టేషన్లలో భాగంగా దేశంలోని 500 పైగా రైల్వేస్టేషన్‌లలో అభివృద్ధి పనులకు వర్చువల్ గా దేశ ప్రధాని నరేంద్ర మోదిశంకుస్థాపన చేశారు. జడ్చర్ల రైల్వే స్టేషన్ లో జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఎల్ ఈ డీ స్క్రీన్లలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల పథకం కింద ఉమ్మడి పాలమూరు పరిధిలోని జడ్చర్లకు రూ. 10.94, గద్వాలకు రూ. 9.49, షాద్ నగర్ రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.9.59 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో జడ్చర్ల, గద్వాల, షాద్ నగర్ రైల్వేస్టేషన్లలో మౌలిక వసతులతో పాటు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్న రైల్వేశాఖ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ.. అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకంతో తెలంగాణలోని రైల్వేస్టేషన్ల దిశ దశ మారబోతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏయిర్పోర్టులకు ధీటుగా దేశంలోని రైల్వేస్టేషన్ల అభివృద్ధి చేయటం, భారత దేశంలోని అన్ని రంగాలను అభివృద్ధి చేయడమే ప్రధాని మోదీ లక్ష్యం అన్నారు. తెలం గాణాలోని పలు రైల్వేస్టేషన్ల తో పాటు ఉమ్మడి పాలమూరు పరిధిలోని జడ్చర్ల, గద్వాల, షాద్ నగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేసిన కేంద్రం ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు రైల్వే సర్వీసులను మోదీ సర్కార్ మరిం త చేరువ చేసిందని అమృత్ భారత్ రైల్వేస్టే షన్లలో భాగం గా తెలంగాణ లోని 15 రైల్వేస్టేషన్ లు, 17అం డర్ పాసింగ్ బ్రిడ్జ్ ల, ఫ్లైఓవర్ లు నిర్మాణంతో రాష్ట్రంలోని రైల్వే స్టేషన్లకు మహర్దశ పట్టబోతుందన్నారు.



# నూతన తహసీల్దార్‌కు సన్మానం



రాజోలి, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి) :

రాజోలి మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ హరికృష్ణ, ఆర్ఐ రాఘవేంద్ర గౌడ్ కు సోమవారం మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు నరేంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూపరమైన సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తానని నూతన తహసీల్దార్ హరికృష్ణ తెలిపినట్లు నరేంద్ర యాదవ్ తెలిపారు.

## ఆచార్య శ్రీ విద్యాసాగర్ జి మహారాజ్ కీ జైనుల ఘన నివాళి..

గార్ల, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)

ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ 18 ఫిబ్రవరి 2024న సల్లేఖనా పద్ధతిలో సమాధి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోని డోంగర్‌ఘర్‌లో ఉన్న 'చంద్రగిరి తీర్థం' వద్ద 'సల్లేఖన' నిర్వహించి తన దేహాన్ని



విడిచిపెట్టారు. ఆచార్య జీ మృతితో జైన సమాజం మొత్తం శోక సంద్రంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా ఆదివారం భారతదేశ వ్యాప్తంగా నివసిస్తున్న జైన సమాజం మతస్థులు అంతా కలిసి ఆచార్య విద్యాసాగర్ మహరాజ్‌కు నివాళి అర్పించారు. అదే విధంగా గార్ల జైన మత సభ్యులు అందరూ గార్ల వీధుల గుండా నినాదాలు తీస్తూ భారీ ర్యాలీగా మండల కేంద్రంలోని శాంతి నాథ్ దిగంబర జైన్ మందిర్ చేరుకుని గురూజీకి నివాళులర్పించారు.

అనంతరం జైన్ మతస్తులు మాట్లాడుతూ మహారాజ్ జీ 22 వయస్సు లోనే ముని దీక్షా నీ తీసుకున్నారని, వారు దాదాపు 55 సంవత్సరాలు ముని దీక్ష లో ఉంటు జైన మతాన్ని మరియు వాటి నియమాలను చిత్త శుద్ధి తో అనుసరించేవారని తెలిపారు, ఈ కార్యక్రమంలో గార్లలోని జైన్ కుల మత కులస్తులు, చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు కూడా భారీగా పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని సూపర్ డెంట్ కు వినతి పత్రం అందజేత

గార్ల, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)

గత ఆరునెలలు గా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించి వైద్య సిబ్బందిని ఆదుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ జిల్లా వైద్య అధికారులను కోరారు. స్థానిక సిహెచ్ ఆస్పత్రిలో సాయినాథ్ ఏజెన్సీ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు గత ఆరు నెలలు గా పెండింగ్‌లో ఉన్న వేతనాలు



చెల్లించాలని సిఐటియు అధ్వర్యంలో కార్మికులు సోమవారం సూపరింటెండెంట్ రమేష్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం ప్రతి పేదవారికి అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి చేయుతనిస్తూ ప్రభుత్వ వైద్య అధికారులు, సిబ్బందితో పాటు రాత్రులు, పగలు విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో నిత్యావసర వస్తువులు, కిరాయి లు తదితర కుటుంబ ఆర్థిక పరిస్థితులు రోజుకు రోజు చెల్లించలేక కార్మికులు తిప్పలు పడుతున్నారని ప్రభుత్వ ఇకనైనా స్పందించి ఔట్ సోర్సింగ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఔట్ సోర్సింగ్ కార్మికులు దేవరాజ్, నరేష్,రమేష్,గోరి బాయి,విజయలక్ష్మి,వీరేందర్,వినోద్, సింధు,ఎల్లయ్య, కళ,ఉమా,జాన్ బి తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి :

మండలకేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో సోమవారం రోజున శిశువులకు అన్నప్రాసన కార్యక్రమం అంగన్వాడీ టీచర్ వెన్నెల ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలే ఉత్తమమని, అలాగే పాలతో పాటు పిల్లలకు పౌష్టికహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో శిశువుల తల్లులు, అంగన్వాడీ ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన డ్రాయింగ్ ,టైలరింగ్ పరీక్షలు .

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి26.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో ఉదయము మరియు సాయంత్రము రెండు పూటలా డ్రాయింగ్ లోయర్ 150 మంది దరఖాస్తు చేసుకోగా 99 మంది హాజరైనట్లు 51 మంది గైర్హాజరైనట్లు డ్రాయింగ్ హైయ్యర్ విభాగంలో 20 మంది దరఖాస్తు చేసుకోగా 18 మంది హాజరైనట్లు ఇద్దరు గైర్హాజరైనట్లు టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ హైయ్యర్ విభాగంలో 6 గురు దరఖాస్తు చేసుకోగా 6 గురు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ మరియు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి తెలియజేశారు పరీక్షా కేంద్రమును తనిఖీ చేసిన ఎ సి జి ఈ పరీక్ష నిర్వహణ పట్ల, మౌళిక వసతుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్ష నిర్వహించినట్లు వారు తెలియజేశారు పోలీసు శాఖ వారి సహకారంతో పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు వారు తెలియజేశారు. ఈ పరీక్షల నిర్వహణకు గాను చీఫ్ సూపరింటెండెంట్ నెల్లుట్ల లక్ష్మీ ప్రసన్న డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భానోత్ సేవ నాయక్ సిట్టింగ్ స్క్వాడ్ బాదావత్ బాలకృష్ణ డిప్యూటీ తహసీల్దార్, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ గౌసొద్దీన్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.



## ఉపాధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి: కెవిపిఎస్ నేత జిన్నా లచ్చయ్య

మరిపెడ,ఫిబ్రవరి26 (ప్రజా జ్యోతి):

మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పెండింగ్ బిల్లు ల ను వెంటనే చెల్లించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం అబ్బాయి పాలెం గ్రామంలో కొమ్ముకుంట రాళ్ల దగ్గర జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడగా గత సంవత్సరం చేసిన పనులకు బిల్లులు రాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారనీ లచ్చయ్య పేర్కొన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత బడ్జెట్ లో 80 వేలకోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం బడ్జెట్ లో కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉపాధి కూలీలకు రావలసిన బిల్లులను సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.

అంతేగాక మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న కూలీలు ఇప్పటికే పనులు లేకుండా నష్టపోగ, గ్రామీణ ప్రాంతకూలీలకు రావలసిన నిధులను వారికి రాకుండా దారి మళ్లిస్తుందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా 200 రోజుకు పని దినాలు పెంచాలని, రోజుకు 267 దినసరి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ 2005 లో వామపక్షాల సహకారంతో ఆనాటి యూపీఏ ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఈ చట్టాన్ని తీసుకురాగా ,ఆ చట్టానికి తూట్లు పొడుస్తూ బిజెపి ప్రభుత్వం నిధులను ఇతర రంగాలకు దారి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క వ్యవసాయ రంగం సంక్షోభంలో నెట్టు వేయగా రియల్ ఎస్టేట్ వ్యాపారంతో వ్యవసాయ భూములన్నీ వ్యాపార కేంద్రాలుగా మారాయన్నారు. సంవత్సరానికి సరిపోను పనులు లేక కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్న



పరిస్థితి నెలకొందన్నారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వారికి రావలసిన గడ్డపార, పారా, తట్టలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి సంధ్య, అర్ శోభారాణి, కౌసల్య, ఊరుకొండ వెంకన్న, అలవాల సీతారాములు, జినక కృష్ణమూర్తి, సువార్త, కత్తుల మహేష్ ఎల్లమ్మ, కోల మన్సూర్, తోపాటు వందలాది మంది కూలీలు పాల్గొన్నారు.

## యాదవులను బీసీ “ఏ” లో చేర్చాలి!

### తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్

గార్ల ,ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులను బి సి “డి “నుంచి బీసీ “ఏ” కు మార్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రంలో యాదవులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని ఇప్పటికీ చాలా చోట్ల యాదవులు గొర్రెలు మేకలు పెంపక దారులు దినసరి వేతన కార్మికులుగా జీవనం సాగిస్తున్నారని, వీరు పిల్లల్ని చదివించు కోవాలన్న చాలా ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న యాదవులకు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత ఉన్న సరైనటువంటి రిజర్వేషన్ లేక తక్కువ తేడాతో ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, యాదవులు బి సి” డి “కేటగిరి లో ఉండడం వల్ల యువత విద్య ఉద్యోగ రిజర్వేషనలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గత ప్రభుత్వాలు యాదవులని బీసీ”ఏ” లోకి మారుస్తామని చివరికి మొండిచేయి చూపించాయని ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజా పాలనలో దూసుకుపోతున్న మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యాదవుల న్యాయం చేస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారని కావున సీఎం గారు యాదవుల పరిస్థితులను అర్థం చేసుకొని తగు నిర్ణయం తీసుకొని యాదవులను బి సి “డి” నుంచి బీసీ “ఏ”



రిజర్వేషన్ లోకి మార్చాలని రిజర్వేషన్ మార్చడం వలన మా యాదవ యువతి, యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని సూత్రపు రాజు యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు..

## బాధితుల ఫిర్యాదుల పై వేగంగా చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖారే

భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

బాధితులకు అండగా ఉంటూ పిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖారెపేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజాదివాస్ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన 16 మంది నుండి పిర్యాదులను



ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖారే మాట్లాడుతూ ప్రజాదివాస్ లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంతో పాటు, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఎస్పి అన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం అవ్వాలి

### డిఈఓఎన్ రాంకుమార్

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 26

సోమవారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూపాలపల్లిలో ఎన్సీపీ సీఆర్(జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్) జయశంకర్




భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. రామ్ కుమార్ అధ్యక్షతన ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు 'పరీక్ష పర్వ్ 6.0' అనే విషయం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ మరియు విద్యాశాఖ అధికారి అయినా ఎన్.రాం కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆహ్లాదకరంగా పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా చూడాలని వారి పైన అనవసరమైన ఒత్తిడిని కలుగజేయకుండా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసే విధంగా అవకాశం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, వ్యాఖ్యాత గా పాల్గొన్న ఎన్సీపీసీఆర్ కన్సల్టెంట్ ఏ.దేవయ్య గారు పాల్గొని పరీక్షా పర్వ్ లో భాగంగా విద్యార్థులు ఏ విధంగా ఒత్తిడి లేకుండా పరీక్షకు సిద్ధం కావాలి నేర్చుకున్నటువంటి విషయాలను ఉల్లాసంగా ఉత్సాహంగా పాడుతూ నేర్చుకొని పరీక్ష రాసేటప్పుడు కూడా అనవసరమైన ఒత్తిడికి గురి కాకుండా పరీక్షల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు మరి తల్లిదండ్రులు శ్రద్ధ మరియు జాగ్రత్తలు తీసుకోవాలని అట్లాగే వారిని ఒత్తిడికి గురి చేయకుండా విద్యార్థులు ఏ రంగంను కోరుకుంటారో, ఆ రంగంను వారు ఎంచుకునే విధంగా వాళ్ళ హక్కులను పరిరక్షించే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ ఎ.కిషన్ రావు గారు మరియు ఈ ప్రోగ్రాం అనుసంధానకర్తగా వ్యవహరించిన అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె.లక్ష్మణ్ గారు పాల్గొన్నారు, వీరితోపాటు జిల్లాలోని 230 ఉన్నత పాఠశాలల నుండి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం

వెంకటాపురం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా టియూడబ్ల్యూజే(ఐజేయూ)నేషనల్ కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించడం పట్ల వెంకటాపురం మండలం టియూడబ్ల్యూజే(ఐజేయూ)నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం వెంకటాపురం మండల కేంద్రలోని



ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో జిల్లా జాయింట్ సెక్రటరీ జి.హరిక్రిష్ణ, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వలుస.రమేష్,దాసరి.నారాయణరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా హరిక్రిష్ణ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా కె.శ్రీనివాస్ రెడ్డి ని ప్రభుత్వం నియమించిందని ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగుతారని అన్నారు.సీనియర్ జర్నలిస్టుగా,విశాలాంధ్ర సంపాదకులుగా,జర్నలిస్ట్ యూనియన్ నేతగా ప్రస్తుతం ప్రజాపక్షం పత్రికకు ఏడిటర్ గా ఉన్న ఆయన మీడియా అకాడమీ చైర్మన్ గా క్యాబినెట్ ర్యాంకు హొదాలో కొనసాగుతారని అన్నారు.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టులకు అందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు చిట్యాల.చక్రి,పల్నాటి.మహేష్,వంకాయల. ెంకటేశ్వర్లు,వేల్పుల.రామ్ కుమార్,మన్యం.భార్గవ్, సర్వేరరావు, నజీర్,ముల్తానీ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన రాహిత్యంతో వ్యవహరిస్తున్న జిల్లా పాలనాదికారి.

### ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించి చెక్ పవర్ ఇవ్వడం మరిచారు.. జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి

వెంకటాపురం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన సమ్మక్క,సారలమ్మ జాతరలో జిల్లా పాలన అధికారి అవగాహన లోపం స్పష్టంగా కనుపడుతోందని జాతర నిర్వహణలో అనేక లోపాలు తలేతినట్టు జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి ఆరోపించారు.సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం.ప్రతాప్ అధ్వర్యంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..మేడారం జాతర పనుల పర్యవేక్షణ పేరుతో జిల్లాలోని అధికారులను,పంచాయతీ కార్యదర్శులను యాభై రోజులుగా మేడారంలో డ్యూటీ లు వేసి సరైన సౌకర్యాలు కల్పించ లేదని అన్నారు. యాభై రోజులుగా మారుమూల ఏజెన్సీ మండలాల ప్రజలు పంచాయతీల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు లేక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు



ఆయన తెలిపారు.జనన,మరణ, కళ్యాణ లక్ష్మి వంటి ధృవీకరణ పత్రాలు,ఇంటి పన్నులు పంచాయతీ కార్యదర్శులు లేక సకాలంలో ప్రజలకు అందడం లేదన్నారు.రానున్నది వేసవి కాలం కావడంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి అధికంగా ఉంటుందని అన్నారు.జాతర అయ్యాక కూడా పోస్ట్ మేడారం పేరుతో అధికారులను అక్కడే ఉంచకుండా అవసరం మేరకే డ్యూటీలు వెయ్యాలని సూచించారు.ప్రజలు సమస్యల లతో గ్రామపంచాయితీల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సర్పంచులు పదవీ విరమణ అయిన తర్వాత ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించిన జిల్లా అధికారులు వారికి చెక్ పవర్ ఇవ్వడం మరిచారని విమర్శించారు.నూతన ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నట్లు తెలిపారు.యాభై రోజులుగా మారుమూల గ్రామాల్లో పారిశుధ్య పనులన్నీ నిలిసిపోయి గ్రామాలన్ని చెత్త కుప్పలుగా దర్శనం ఇస్తున్నాయని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గ్రామాల్లో గ్రామపంచాయితీల సేవలు తక్షణమే కొనసాగేలా చొరవ చూపాలని అన్నారు. జిల్లాలోని అధికారులను మేడారంలో పెట్టీ కాలక్షేపం చేయొద్దని అవసరం మేరకే అధికారులను ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి. వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు 5 వేల కోట్లు చెల్లించాలి

చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి26,

రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ డిగ్రీ చదువుతున్న విద్యార్థుల మొత్తం ఫీజు బకాయిలు రూ 5 వేల కోట్ల ను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బిసి, ఈ బిసి , ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిలను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడం వలన కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారని కొన్ని కళాశాలల యాజమాన్యాలు క్లాసుల నుంచి బయటకు పంపుతున్నాయని ఆరోపించారు. వివిధ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వడం లేదని దీంతో వారు ఉన్నత కోర్సులు చదవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల ఫీజుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని వేముల మహేందర్ గౌడ్ కోరారు.



## సంగమేశ్వర దేవాలయ కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా కందగట్ల నరహరి

సంగెం, ఫిబ్రవరి 26,(ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర దేవాలయంలో నూతన కార్యవర్గ కమిటీని ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య అధ్యక్షతన సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

గౌరవ అధ్యక్షులుగా ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య, దేవాలయ నూతన అధ్యక్షులుగా కందగట్ల నరహరి, ఉపాధ్యక్షులుగా మూనుకుంట్ల కోటేశ్వర్, కక్కేర్ల శరత్, చంద్రశేఖర్, ఉండిల మల్లికార్జున్, గుండేటి ఎల్లయ్య, రాజకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆగపాటి రాజు, సహాయ కార్యదర్శులుగా కోడూరి సంపత్, గుండేటి రాజేష్, మెట్టుపల్లి భాస్కర్ ఆగపాటి రాజకుమార్, కోశాధికారులుగా మునుకుంట్ల మోహన్, గుండెటి లవ్ కుమార్, మెట్టుపల్లి కొమురయ్య, ఆగపాటి రామకృష్ణ, ఆర్గనైజర్స్ నీరటి కుమార్, మేదరి స్వాగత్, తాటికొండ శ్రావణ్, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ అధ్యక్షులు నరహరి మాట్లాడుతూ మార్చి 8వ తేదీన జరగబోయే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. భక్తుల కోసం గుడిలో మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో ఆలయానికి ప్రత్యేక స్థానం తీసుకురాడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

తుంగతుర్తి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండల కేంద్రంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మే డివిజన్ హాస్పిటల్ సహకారంతో కోఆర్డినేటర్ ఏడుకొండలు సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 51 మంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు



పంపిణీ చేసినట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడివిజన్ సహకారముతో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘం మండల నాయకులు కాసా మల్లయ్య, ఓరుగంటి సత్యనారాయణ, పుల్లయ్య, ఓరుగంటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన ఆర్ ఎమ్ పి లు

దామరచర్ల, ఫిబ్రవరి 26, ( ప్రజా జ్యోతి ):

దామరచర్ల మండలం వాడపల్లి పోలీస్ స్టేషన్ లో ఇటీవల నూతనంగా




బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఇరుగు రవికుమార్ ను సోమవారం ఆర్.ఎం.పి అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీల అసోసియేషన్ దామరచర్ల అధ్యక్షుడు దోరేపల్లి రవి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమన్నారు. సమాజంలోని ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులి నరసయ్య, బి నాగేశ్వరరావు, డి శేఖర్, ఎం అంజి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

భువనగిరి,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)

సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలోప్రజల నుండి 46 ఫిర్యాదులనుస్వీకరించడం జరిగింది.చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్



అధికారి శేఖర్ రెడ్డి,జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రామ్మూర్తి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను46 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 35,విద్యాశాఖ 2,ఎంపీడీవోలు 2,మున్సి పాలిటీ 3,గిరిజన శాఖ2, వైద్య శాఖ,ఎస్సీ అభివృద్ధి శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని వాటన్నిటిని సాధ్యమైనంత వరకు పరిష్కారం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

మండల కాంగ్రెస్ నాయకులు

పాలకవీడు ఫిబ్రవరి 26, ( ప్రజా జ్యోతి):

జిల్లా మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో గ్రామాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయని పాలకవీడు ఎంపిపి భూక్యా గోపాల్ , జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. వి సుబ్బారావు లు అన్నారు. సోమవారం మండలంలోని , జాన్ పహాడ్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన రూ 25 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలకవీడు మండలానికి ఇప్పటికే రూ 3 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయించారని అన్నారు.పాలక వీడు మండలఓ%శీ% సర్వతో ముఖాభివృద్ధికి నిధులు మంజూరీ చేస్తున్న మంత్రి కి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులునరసింహారావు, జ్యోతి,కూ రపాటిశ్రీను కోటయ్య ,నాగయ్య శేషు ,శ్రీకాంత్,షేక్ సైదులు , స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి మధు,తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

### తుంగతుర్తి లో నూతన వ్యవసాయ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి,ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి)

తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ₹72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే ఈ సందర్భంగా సామెల్ మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్రన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే దిశగా ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రిపై తప్పుడు ఆరోపణ చేస్తే సహించేది లేదని కేటీఆర్ ఖబర్దార్ అంటూ బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.రైతుల పండించిన ధాన్యాన్ని రానున్న రోజులలో తుంగతుర్తి లో వ్యవసాయ శాఖ ద్వారా కొనుగోలు చేసి, రైతుకు భరోసా కల్పించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ ముందే చెబితే కనీసం 9 స్థానాలు కూడా రాకపోయేదని దుయ్యబట్టారు.




పార్లమెంట్ ఎన్నికల వరకు బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నేతలు అంతా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలియజేస్తూ..ఆపార్టీ పూర్తిగా ఖాళీ అవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి రానున్న నల్గొండ భువనగిరి పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 14 స్థానాలు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి 500 కు గ్యాస్ సిలిండర్ ,200 యూనిట్లు ఉచిత కరెంటును ప్రియాంక గాంధీ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డివిజనల్ అధికారి కే నాగేశ్ శర్మ, తుంగతుర్తి వ్యవసాయ శాఖ అధికారి సురేష్, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, జిల్లా నాయకులు రెతినేని శ్రీనివాసరావు,ఓరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి మడ్డి కృష్ణమూర్తి, చింతకుంట్ల వెంకన్న,(బి యన్)పెద్ద బోయిన అజయ్ కుమార్, రాంబాబు, గంగరాజు యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మమ అనిపించిన సర్వ సభ్య సమావేశం

### అధికారుల అలసత్వం నాయకుల పర్యవేక్షణ లోపం

పాలక వీడు, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి ):

సోమవారం రోజున పాలకీడు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు బుక్య గోపాల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి నలుగురు ఎంపీటీసీలు ఓ పదిమంది వివిధ శాఖల అధికారులు హా




జరవగా, ఎప్పటిలాగే మరి కొంతమంది అధికారులు గైర్హా హాజరు కాగా, మీడియా మిత్రుల అరాకొరా ప్రశ్నలకు, ఒకటో రెండో సమాధానాలతో సమావేశం ను మమ అనిపించటం జరిగింది. రెవిన్యూ శాఖ సంబంధించి 460 అంత్యోదయ కార్డులు, 7371 ఫుడ్ సెక్యూరిటీ కార్డులు, 20 రేషన్ డీలర్ షాపులు ద్వారా ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం పంపిణీ అందజేస్తున్నామని, మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు 60 నుంచి 70 వరకు దరఖాస్తులు వచ్చాయని అవి పరిశీలనలో ఉన్నాయని, ధరణి పై ప్రభుత్వ ఆదేశాల మేరకు సవరణలు జరుగుతున్నాయని తెలిపారు. 2023 24 ఏసంగిలో 13వేల ఎకరాలు విస్తీర్ణంలో పంట వివరాలు ఆన్లైన్లో నమోదు చేయబడ్డాయి, రైతు భరోసా పథకంలో ఈ యాసంగిలో ఆన్లైన్ చేసిన రైతులు మొత్తం సంఖ్య 9009, పీఎం కిసాన్ సన్మానిధి పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాల సంఖ్య 3928, పీఎం కిసాన్ సన్మానిదికి కేవైసీ తప్పనిసరి కేవైసీ చేయించుకొని వారి సంఖ్య 190 గా గుర్తించడం జరిగింది.రైతుబంధుని రైతు భరోసాగా నామ కరణం కాగా , మూడు ఎకరాల నుండి మూడున్నర ఎకరాల వరకు రైతుబంధు డబ్బులు వస్తున్నాయని తెలుపుతూ, 11 మందికి రైతు భీమా లబ్ధి పొందగా, మరో ఇద్దరికి ఎల్ఐసి వద్ద ప్రాసెస్ జరుగుతుంది. మిషన్ భగీరథ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు నీరు సరిగా అందటం లేదని ఎంపీటీసీ వెంకటయ్య అధికారులు నిలదీశారు, కొన్ని గ్రామాల్లో రైతులు పైపులైను పగలగొట్టడం ద్వారా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని సవరణ చేస్తావని తెలపడం జరిగింది. విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారిని ఎంపీటీసీలు విలేకరులు ప్రశ్నించారు. మండలంలో గృహజ్యోతి పథకం కింద మొత్తం 4232 దరఖాస్తులు పరిశీలన పూర్తయిందని, 3720 సర్వీస్ మీటరు ఆధార్ తో అనుసంధానం చేయబడ్డాయని, 504 మీటర్ సర్వీసు, ఆధార్ కు మ్యాచ్ కాలేదని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా, పురాతన విద్యుత్ వైర్లను, సరిచేసి పురాతన తంబాలను మార్చాలని అధికారికి తెలుపట జరిగింది.

మండలంలో 30 అంగన్వాడి కేంద్రాలు ఉండగా, సొంత భావ నాలు 17, స్కూలు ఆవరణలో రెంటు ఫ్రీ లో ఉన్నవి 11, రెండు రెంట్ బిల్డింగ్స్ లు కలవు. 30 మంది అంగన్వాడీ టీచర్ల విధులు నిర్వహిస్తుండగా, 29 మంది ఆయాలకుగాను,23 మంది విధులు నిర్వహిస్తున్నారు. 6 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని అలింగాపురం, బోత్తుల పాలెం, ఎల్లాపురం, బెట్టేగూడెం, సజ్జాపురం, గ్రామాలలో ఆయా పోస్టులు ఖాళీలుగా ఉన్నవి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ లక్ష్మి, ఎంపీఓ ఉదయాకర్, తాసిల్దార్ శ్రీదేవి, వైస్ ఎంపీపీ ఉపేందర్ రావు, ఎంపీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ మీసాల ఉపేందర్, ఎంపీటీసీ కవిత నీమా నాయక్, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, అగ్రికల్చర్ ఏవో, మిషన్ భగీరథ ఎ ఈ లు, విద్యుత్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్నార్ ఈజీఎస్ అధికారి ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఇంకా పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పౌష్టికాహారం లోపం లేకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలి.

### అనుబంధ శాఖలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి.

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):

పిల్లల్లో పౌష్టికాహారం లోపం నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని వైద్య,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిల్లల పౌష్టిక ఆహార లోపం,వయసుకి తగ్గ బరువు అలాగే



తగిన ఎత్తు పై అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఏ ఎం,ఎం ఏ ఎం సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి నుండి పక్కా ప్రణాళిక మేరకు గ్రామ,మండల,పట్టణాల్లో పౌష్టిక ఆహార లోపం తో ఉన్న పిల్లకు మెరుగైన వైద్యం,నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు.పిల్లలు వివిధ రకాల ఆరోగ్య కారణాలు,పౌష్టికాహారం లోపం తో ఇబ్బందులు పడుతున్న పిల్లలను గుర్తించి ఎన్ ఆర్ సి లో అడ్మిట్ చేసి పూర్తిగా ఆరోగ్య వంతులు,పూర్తి స్థాయి సంపూర్ణ బరువు ఉండేలా ఆసుపత్రుల్లో సేవలందించాలని సూచించారు.ముఖ్యంగా ఆరు నెలల పిల్లల నుండి 5 సంవత్సరాల పిల్లలకు మెరుగైన సేవాలందలని,ప్రతి అంగన్వాడీ కేంద్రాలను పరిశీలన చేయాలని అన్నారు.జిల్లాలో 776 పిల్లలను గుర్తించాలమని అలాగే జిల్లాలో ఉన్న ఏరియా అసుప్రతులతో నిరంతర సేవలతో పాటు ప్రతి పి హెచ్ సి లలో మంగళవారం పిల్లలకు వైద్య సేవాలందాలని పేర్కొన్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా బాలింతలకు మంచి పౌష్టికాహారం అందే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని ఈ సందర్బంగా కలెక్టర్ సూచించారు.తదుపరి మండలాల్లో గల 17 పి.హెచ్. సి ల పరిధిలో సబ్ సెంటర్లు చేపట్టుటకు త్వరిత గతిన చర్యలు చేపట్టాలని నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాలు ఉంటే అందుబాటులోకి తేవాలని సూచించారు.సబ్ సెంటర్ల ఏర్పాటు స్థల గుర్తింపుకై తహాశీల్దార్లు ప్రత్యేక కృషి చేయాలని అలాగే రెండు చోట్ల స్థలాలు ఉంటే సంబంధిత తహాశీల్దార్లు,ఎంపీడీఓ లు,మెడికల్ అధికారులు స్థల పరిశీలన చేసి నివేదికలు అందచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్.పి. సి.ఈ. ఓ అప్పారావు,పి.డి. మధుసూదన్ రాజు,డి ఎం హెచ్ ఓ డా.కోటా చలం, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్ రెడ్డి,డి ఐ ఓ డా.వెంకటరమణ, వైద్యాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాలో వచ్చే వేసవి నేపథ్యంలో నీటి ఎద్దడి సమస్య ఎక్కడ కూడా ఉత్పన్నం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి. సి.ఈ. ఓ అప్పారావు,డిఆర్డిఓ మధుసూదన్ రాజు తో కలసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ



గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ఎక్కడకూడా నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పనులకు సంబందించిన ప్రతిపాదనలు ఆమోదం తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఎల్.ఆర్.ఇ.జి.ఎస్ నుండి సి.సి. రోడ్లు,డ్రైనేజీల పనులు చేపట్టాలని సూచించారు.రంగారెడ్డి రెడ్డి జిల్లా చేవెళ్ల లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదిగా ప్రారంభించే గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించ నున్నందున జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల లో 200 మంది చొప్పున మొత్తం 800 మందిని 16 ఆర్టీసీ బస్సుల్లో అట్టి కార్యక్రమానికి తీసుకెళ్లాలని ఆదిశగా చర్యలు చేపట్టాలని అలాగే మద్యాహ్నం,రాత్రి భోజన సదుపాయం కల్పించాలని సబందిత అధికారులను ఆదేశించారు.ఒక్కో బస్సుకు ఒక పోలీస్ అధికారి,లైజనింగ్ అధికారి,ఒక ఆశ వర్కర్ లను నియమించడం జరిగిందని,నియమించిన అధికారులు బస్సులను పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి డిస్పోజ్ చేయాలని ఆదేశించారు.ధరణిలో అనేక మార్పులు రాబోతున్నాయని,దరఖాస్తులను ఆర్డీవో,తహాశీల్దార్లు లెవెల్ లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నందున ఆర్డీవో,తహాశీల్దార్లు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.మరో మూడు వారాల పాటు ధరణి పై స్పెషల్ గ్రీవిన్స్ ఏర్పాటు చేసి ధరణి సమస్యలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అధికారులు సెలవులో ఉంటున్నారని ఖచ్చితంగా అధికారులు ప్రజావాణిలో హాజరు కావాలని అలాగే డిఆర్డీఏ లో ప్రజావాణిలో హాజరు కానీ ముగ్గురు ఏపీఎం లకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డిఆర్డీఏ పిడి మధుసూదన్ రాజు ను కలెక్టర్ ఆదేశించారు.మార్చి 31వరకు కొత్తగా గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకునే అవకాశం ఉందని,కొత్త ఓటరు నమోదు పై అధికారులు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రజావాణి దరఖాస్తు లను అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఇప్పటి వరకు ప్రజాదర్బార్ లో 321 దరఖాస్తు లు వచ్చాయని వాటిలో 232 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు.మరో 89 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు.ప్రజావాణిలో ఎక్కువగా వివిధ భూసమస్యలకు సబందించి 28,ఇతర శాఖలకు సంబంధించి 20 మొత్తం 48 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు.

## ఇస్లాంపూర మసీదులో ఘనంగా షబ్ ఏ బారాత్ వేడుకలు

భువనగిరి,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని స్థానిక ఇస్లాంపూర మసీదులో షబ్ ఏ బారాత్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులో మత పెద్దలచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు దైవ భక్తితో ఖురాన్ పఠనం చేస్తూ జాగారం నిర్వహించారు.చిన్నపిల్లలు



దువా మరియు నాత్ లను పఠించారు.కుల పెద్దలు,మత పెద్దలు వారిని అభినందించి పారితోషికాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మతః పెద్దలు మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరు దైవ ప్రవక్త మొహమ్మద్ సల్లేల్లాహు అలైహువా సల్లం సన్మార్గం లో నడవాలని.చెడు మార్గం లో పయనించరాదని యువత కు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మసీద్,ఇమామ్ బాఖి యతుల్లాహ్ మసీద్ కమెటీ అధ్యక్షులు జాకిర్, ట్రెజరర్ అసద్,సభ్యులు జమాల్ షరీఫ్,వసీమ్ ఇంతియాజ్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఆసిమ్,మౌజన్, రాషెద్,మొఖ్తార్.రిదా మరియం కావెరా మరియం.మొఖ్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా రంగాల్లో ఎదగాలి

నాంపల్లి,ఫిబ్రవరి,26(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని తుమ్మలపల్లి గ్రామంలో సోమవారం కేజేఆర్ ఫౌండేషన్ తరపున మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్,వాలీబాల్ కిట్ ల పంపిణీ



నాంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడా రంగాల్లో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామేశ్వర్ రావు,క్రీడాకారులు సైదయ్య,రాజశేఖర్,రాజు,మల్లేష్, సత్యనారాయణ,లింగస్వామి, అనిల్,అభి,అయోధ్య,నందు, కార్తిక్,గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో,ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

### 2కే రన్ నో ప్రారంభించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):

పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.సోమవారం ఉదయం కొత్త బస్టాండ్ వద్ద 2కె రన్ ను లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ తో కలిసి జెండా ఊపి



ప్రారంభించారు.సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి సద్దుల చెరువు వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు ర్యాలీ సాగింది,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తుందని తెలిపారు.పొదుపు ఆవశ్యకత గురించి తెలియజేస్తూ అలాగే సైబర్ క్రైమ్ ల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పలు కార్యక్రమాలు చేపట్టనున్నారని కలెక్టర్ తెలిపారు.ఈ వారంలో ప్రజలకు ఎక్కువగా సైబర్ క్రైమ్ లో పట్ల అవగాహనపరిచే విధంగా బ్యాంక్ అధికారులు పలు కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ మాట్లాడుతూ బ్యాంకులో గల పలు పథకాలను,పొదుపు,గురించి తెలిపారు.2 కే రన్ లో సుమారుగా 450 మంది యువతీ యువకులు ఉద్యోగులు బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాట పడుతున్న పలువురు నాయకులు



**నవీపేట, ప్రజాజ్యోతి, ఫిబ్రవరి -26** బోధన్ నియోజకవర్గ పరిధిలోని నవీపేట మండలంలో పలువురు భాజపా నాయకులతోపాటు భారాస కు చెందిన నాయకులు " కారు" దాగి కాంగ్రెస్ బాట పట్టేందుకు ఉత్సుకత చూపుతున్నారు . తుంగిణి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాణికేశ్వర రావు ఎమ్మెల్యే సుదర్శన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఆయన టీఆరెస్ హయాంలో మండల రైతు సమన్వయ సమితి చైర్మన్ గా కొనసాగగా ఎన్నికల ముందు భాజపా లో చేరారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బాజాపా కి బైబై చెప్పి కాంగ్రెస్ లో చేరారు . గత వారం రోజుల క్రితమే మండల జడ్పిటీసి సబిత ,ఆమె భర్త బుచ్చన్న , నవీపేట ఎంపీటిసి మీన , వార్డ్ సభ్యులు నవీన్ రాజ్ ,లింగాపూర్ తాజామాజీ సర్పంచ్ సాయిలు , మట్టయ్య ఫారం సర్పంచి రాము తొపాటు పలువురు బీఆరెస్ కు గుడ్ బై చెప్పి ఎమ్మెల్యే సమక్షం లో కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు ..ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో అప్పటి ఎమ్మెల్యే షకీల్ ను పొగడ్తలతో ముంచెత్తి కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన రెడ్డి ని తీవ్ర స్థాయిలో విమర్శించిన భారాస నాయకులు ,వివిధ పదవులలో ఉన్నవారు నేడు కాంగ్రెస్ లో చేరెందుకు ఆసక్తి చూపుతూ ఎమ్మెల్యే వద్దకు రాయబారాలు పంపుతున్నట్లు తెలిసింది ..కాగా ఎమ్మెల్యే నుండి వారి చేరిక పట్ల సానుకూల సంకేతాలు రాకపొవడంతో తటస్థంగా ఉండే పరిస్థితి నెలకొంది..

## ఆటోను ఢీ కొన్న ఎమ్మెల్యే కాన్వాయ్

– తృటిలో తప్పిన ప్రమాదం





**రుద్రూర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని లింగంపల్లి శివారులో సోమవారం బోధన్ ఎమ్మెల్యే కాన్వాయ్ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో తృటిలో ప్రాణాపాయం తప్పింది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోటగిరి మండలంలో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి కాన్వాయ్ తో వెళు ండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో పల్టి కొట్టింది. కారు స్పీడ్ లో ఢీ కొట్టడంతో కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకున్నాయి. ఆటో డ్రైవర్ కు గాయాలు కాగా అతన్ని ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ ప్రమాదం గురించి రుద్రూర్ ఎస్సై మహేందర్ ను వివరణ కోరగా ప్రమాదం ఘటన వాస్తవమేనని, డ్రైవర్ కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించింది వాస్తవమేనని అన్నారు. కానీ ఎలాంటి పిర్యాదులు రాలేదని తాము బందోబస్తు విధుల్లో ఉన్నానని ఎస్సై తెలిపారు.

## నందమూరి తారక రామారావు ఆయన బాటలోనే నడవాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు





**కోటగిరి, ఫిబ్రవరి26, ప్రజా జ్యోతి,** కోటగిరి మండల కేంద్రంలో శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం విగ్రహాన్ని ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆయన బాటలో నడవడానికి కొంతమంది ప్రయత్నం చేస్తే సమాజంలో ఉన్నటువంటి ఈనాటి రుగ్మతలకు కొంతైనా సరే మనం సరిదిద్దుకునే అవకాశం వస్తాదేమో అన్న ఆశతో నే ఆయన ఆశతోనే ఏ పార్టీలో ఉన్న ఏ పదవుల్లో ఉన్న నిజాయితీగా నిబద్ధతతో ఆయనకు ఉన్నటువంటి ఆలోచనల ప్రకారమే రాజకీయాలు ఉంటాయి తప్ప ఎక్కడా కూడా ఎన్టీఆర్ మనుషులు ఎన్టీఆర్ ద్వారా వచ్చిన మనుషులు చి చి అనిపించుకోరు శభాష్ అనిపించుకుంటారు అని ఆయన తెలియజేశారు ఆయన నటన పెద్ద కళాకారుడైనప్పటికీ ఆయన ఆత్మ రైతుల మీద ఉండేదని ఆనాడు ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పుడు రైతు బాంధవుడుగా రైతులందరూ అభిమానించారు తలపాక కట్టుకొని రైతు కనబడితే ఆగి భుజం మీద చేయి వేసి నాన్న నీకేం కావాలని చెప్పి ఒక ఆత్మీయ రాజకీయ నాయకుడని ఎన్టీ రామారావు రైతులకు ఇబ్బంది కలిగితే ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతుల కోరిక నెరవేర్చేందుకు కృషి చేసిన మహనీయుడు అని ఆయన అన్నారు ఈ వర్గం ఆ వర్గం ఆ మతం ఏ మతం అని చూడకుండా తెలుగు ప్రజలే నా కుటుంబమని చెప్పారు సమాజమే నా దేవాలయం అని చెప్పారు పేదవాడ నా దేవుడని అందుకనే ఆయనకి వంద సంవత్సరాలు శత జయంతి ఉత్సవాలు జరుపుకున్న ఎన్టీఆర్ ని మర్చిపోతే తెలుగుజాతి అని ఆయన గురించి కొనియాడారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు

– మద్ది మహేందర్ రెడ్డి తన అనుచర వర్గంతో కాంగ్రెస్‌లో చేరిక

– తాడ్వాయిలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్ పార్టీ



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):–** తాడ్వాయి మండలం టిఆర్ఎస్ పార్టీకి చెందిన తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు మద్ది మహేందర్ రెడ్డి తన వర్గంతో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఆదివారం హైదరాబాదులోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మద్ది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న మంచి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరామని చెప్పారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేరడం జరిగింది. తాడ్వాయి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్ది మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి కిష్టాగౌడ్, జైపాల్ రెడ్డి ,మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, రాజ్వీర్ రెడ్డి , బలవంతరావు ,రాములు ,రవి , సుధాకర్ రంజిత్ రాజయ్య , బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేరడం జరిగింది.

### నిరుపేదల జీవితాల్లో

## వెలుగులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

– ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 26.** నిరుపేదల జీవితాల్లో వెలుగులు తీసుకరావడమే ప్రభుత్వ లక్ష్యమని ఎస్సి, ఎస్టీ, బిసి. మైనార్టిటి సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో టిఎన్జీవోస్, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసి ప్రజలకు ఫలాలను అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, వారి పట్ల ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని, ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన 317 జి.ఓ. పున : సమీక్షించుదుటకు కమిటీ వేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు వంద శాతం అమలయ్యే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు చూడాలన్నారు. ప్రజలు కట్టే పన్నుల ద్వారా జీతం తీసుకుంటున్నామని మన్న ఉద్యోగులు ఆత్మ పరిశీలన చేసుకొని,సక్రమంగా పనిచేయాలని సూచించారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లో రెండు పథకాలు అమలు పరిచామని, ఈ నెల 27 న మంగళవారం నాడు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందించే మరో రెండు పథకాలను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే 27 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వంద రోజుల్లో 50 వేల ఉద్యోగాలు ఇవ్వనున్నామన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని షబ్బీర్ అలీ తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. టీఎన్జీవోస్, టీజీవో భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా చూస్తున్నారని కొనియాడారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం కావడానికి ఉద్యోగులు కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని ఉద్యోగ సంఘాల జేఏసీ, టీజీవో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర టి జి ఓ ఎస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి బి. సాయిలు, టిజివో జిల్లా అధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అలుక కిషన్, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 3న పల్స్ పోలియో కార్యక్రమం

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 26** చిన్న పిల్లలు పోలియో వ్యాధిబారిన పడకుండా మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ కోరారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ట్రాస్క్ ఫోర్స్ సమావేశంలో మాట్లాడుతూ మార్చి 3 న ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలియో కేంద్రాలలో 5 సంవత్సరాలలో పిల్లలందరికీ ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఏదైనా కారణం చేత 3 వ తేదీ చుక్కలు వేయించుకోలేని వారికి పోలియో బృందాలు 4,5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలువేస్తారని అన్నారు. జిల్లాలో సుమారు 1,02,,555 5 మంది 5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని అంచనా అని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలు పోలియో బారిన పడి వికలాంగులు కాకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 733 పోలియో బృందాలతో పాటు మరో 48 సంచార బృందాలను ఏర్పాటు చేసి 2,932 ఏ.యెన్.ఎం. ఆశా కార్యకర్తలు, 69 మంది సూపర్వైజర్ల సేవలను ఉపయోగించనున్నామన్నారు. అదేవిధంగా మరో 24 ఆరోగ్య కేంద్రాలలో పోలియో చుక్కలు వేయనున్నామన్నారు. 37 రూట్ల ద్వారా పోలియో చుక్కలు వేయుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో ప్రధాన భూమిక మహిళా శిశు సంక్షేమాధికారులదేనని, స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా గ్రామాలు విస్తృత అవగాహన కలిగించి ప్%ళి%పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులలో అవగాహన కలిగించాలన్నారు. పంచాయత్ కార్యదర్శులు గ్రామాలలు చాటింపు వేయించాలన్నారు. చెత్త సేకరణ ట్రాక్టర్ల ద్వారా ఆడియో ప్రదర్శించాలన్నారు. శత శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యెన్.సి.సి. క్యాడెట్లు న అందరు సమిష్టిగా సహకరించాలని కోరారు. పట్టణ ప్రాంతంలోని పల్స్ పోలియో బృందాలు ప్రత్యేకించి బస్టాండు, రైల్వే స్టేషన్లు, మురికివాడలు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన, ఇతర చోట్ల పనిచేసే వారి పిల్లలు, ఫ్యాక్టరీల లో పని చేసే వారి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్ సింగ్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి అనిల్, జిల్లా సంక్షేమాధికారి బావయ్య, ఏసీ ఎస్సి కార్పొరేషన్ దయానంద్, బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి లాలూ నాయక్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, డిప్యూటీ డి ఏం అండ్ హెచ్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి):–** తాడ్వాయి మండల కేంద్రంలో నెలసరి సంఘ సమావేశంలో ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది .తాడ్వాయి ఆర్యవైశ్య సభ్యుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తాడ్వాయి మండలం అధ్యక్షునిగా పాతగంగాచరణ్ , ఉపాధ్యక్షులుగా గౌరిశెట్టి రాజు , కార్యదర్శిగా పాత భాస్కర్ , కోశాధికారిగా కాషెట్టీ శశిబాబు , వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ తాడ్వాయి మండల ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు గౌరిశెట్టి రాజు తెలిపారు. అనంతరం వారికి శాలువాతో సత్కరించారు.

## వార్డుకు పది లక్షల నిధులు మంజూరు చేస్తాం



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 26** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని వార్డులకు ఒక్కొక్క వార్డుకు 10 లక్షల చొప్పున నిధులను మంజూరు చేస్తామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం కామారెడ్డికి వచ్చిన ఆయన కామారెడ్డి పట్టణంలోని ఆయన నివాసంలో కామారెడ్డి పట్టణానికి చెందిన కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించరు. వార్డుల అభివృద్ధి కోసం పట్టణంలోని ప్రతి వార్డులో డ్రైనేజీ, నీటి సమస్య, రోడ్డు సమస్యల పరిష్కారానికి 10 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నుండి ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా నిధులను అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### నాళేశ్వర్ శివాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత



**నవీపేట, ప్రజాజ్యోతి , ఫిబ్రవరి -26** నవీపేట మండలం నాళేశ్వర్‌లో కల పురాతన శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత సందర్శించారు . ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు ,అభిషేకం నిర్వహించారు . గ్రామంలోని మున్నూరుకాపు వర్గం ప్రతినిధులైన బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాండ్లు ,మాజీ సర్పంచ్ ద్యాగ సరీన్, చిన్నదొడ్డి ప్రవీణ్ ,కాశి సంపత్, తోట పోతన్న, సుదాకర్, సురేష్, మొహన్, రాకేశ్, రాజ తదితరులు ఆమెను శాలువాతో సత్కరించారు. శివరాత్రి హుత్సవాల గోడప్రతులను అవిష్కరించారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతు ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారాలను అందచేస్తానన్నారు.

## నలుగురి పై కేసు నమోదు

**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26** : దాడి చేసిన ఘటనలో నలుగురి పై కేసు నమోదు చేసినట్లు ఇన్చార్జి ఏఎస్ఐ రవీందర్ తెలిపారు. కథనం మేరకు రెంజల్ మండలంలోని గ్రామానికి చెందిన పల్లెపు వెంకట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుడుపై వ్యక్తిగత కక్షతో దాడి చేసి గాయపరిచిన పల్లెపు హనుమడ్లు, రూప, ఎల్లయ్య, గుండమ్మ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్సై పేర్కొన్నారు.

## బోర్ వెల్ లారీ ఢీకొని వ్యక్తి మృతి







**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26** జుక్కల్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద గలా ప్రధాన రోడ్డు పై బోర్ వెల్ లారీ ఢీ కొని లూనా పై వెళ్తున్న వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు.స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం జుక్కల్ మండలంలోని బస్వపూర్ గ్రామానికి చెందిన గయేక్వాడ్ మారుతి(40) బస్వపూర్ నుండి తమ కూతురి గ్రామం హోంగర్గ కు లూనా పై వెళుతుండగా,పెద్ద ఎడ్గి నుండి బోర్ లారీ జుక్కల్ కు వస్తున్న క్రమంలో లారీ లునాను ఢీకొట్టండం తో మారుతి అక్కకక్కడే మృతి చెందారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో

## గ్రామంలో సీసీరోడ్డు పనులను ప్రారంభం



**రాజంపేట్ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** రాజంపేట్ మండలం బస్వాన్నపల్లి గ్రామంలో అభివృధి పనులలో భాగంగా ఎమ్మెల్యే గ్రామ అభివృధి నిధులు నుండి, 10 లక్షల రపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..చాలా సంవత్సారాలుగా ఉన్న రోడ్ సమస్యను తిర్చినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## అలంగిరి జామియా మసీదులో షబ్-ఎ-బారాత్ పండుగ వేడుకలు



**ఝరాసంగం, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )** షబ్-ఎ-బరాత్ ముస్లిం సమాజం ప్రధాన పండుగలలో ఒకటి ఇది ఆరాధన రాత్రి ఈ ఏడాది ఫిబ్రవరి 25న ఝరాసంగం మండల కేంద్రం లోని అలంగిరి జామియా మసీదులో షబ్-ఎ-బారాత్ పండుగను జరుపు కోనున్నారు. ఈ పండుగ చంద్రుని దర్శనం మీద ఆధారపడి ఉంటుంది చిన్న పిల్లలతో ఖురాన్ పాఠ్యాంశాలు నాతే షరీఫ్ తో విన్యాసాలు చేశారు. మస్జిద్ సదర్ సయ్యద్ మజీద్ మాట్లాడుతూ.. ముస్లింలకు ఇస్లాంలో షాబాన్ నెల చాలా పవిత్రమైనదిగా పరిగణించ బడుతుంది. ఇది దీన్-ఎ-ఇస్లాం యొక్క చివరి నెల షబ్-ఎ-బరాత్‌లో పూజించే వ్యక్తులకు వారి పాపాలన్నీ క్షమించబడతాయని ఖురాన్ లో చెప్పబడింది అందుకే ప్రజలు షబ్-ఎ-బరాత్‌లో రాత్రంతా మేల్కొని అల్లాహ్‌ను ఆరాధిస్తారు మరియు వారి పాపాలను క్షమించ మని ప్రార్థిస్తారు. అటువంటి పరిస్థితిలో షబ్-ఎ-బారాత్ ఎందుకు ప్రత్యేక మైనదని చెప్పారు.

## మహిళా సభా సోషల్ సర్వీస్ ఎన్‌జీయో ప్రారంభోస్సవం

– వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ రాష్ట్ర పూలే అవార్డ్ గ్రహీత జ్యోతి పండాల్



**జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్రం చేత గుర్తింపు పొందిన మహిళా సభా సోషల్ సర్వీస్ ఎన్ జీ యో ప్రారంభోస్తవానికి హాజరై రిబ్బన్ కట్ చేసి వ్యవస్థాపకుడైన మొహమ్మద్ రఫీ కి హార్దిక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎండీ రాఫీ జ్యోతి పండాల్ నీ సన్మానించారు. అలాగే జ్యోతి పండాల్ వారు చేస్తున్న సేవలని అభినందించి మేనేజింగ్ డైరెక్టర్ టీమ్ మెంబెర్స్ అందరినీ సన్మానించారు. ఈ ఎన్ జీ యో చేపడుతున్న సేవలను మన జహీరాబాద్ నియోజకవర్గం వాసులు అందరూ కూడా ఉపయోగించు కోవాలని తెలిపారు. అలాగే వివిధ మండలాల్లో కుస్తీ పోటీల్లో పాల్గొని గెలిచిన మొహమ్మద్ నీ కూడా ఈ సందర్భంగా జ్యోతి పండాల్ సన్మానించి మన జహీరాబాద్ టౌన్ కి మంచి పేరు తీసుకువస్తున్న వారిని అభినందించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలం

– రైతులపై నిర్బంధకాండను వెంటనే ఆపాలి

– స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

– నల్ల చట్టాలను రద్దుచేసి రైతులకు కనీస మద్దతు ధరను వెంటనే ప్రకటిస్తూ చట్టం తీసుకురావాలి

– ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రైతుల పై కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా

–కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్



**జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )**ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ రైతాంగం పండించి నటువంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతాంగానికి వ్యతి రేకంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ వెళ్తున్న హర్యానా, పంజాబ్, ఇతర రాష్ట్రాల రైతుల పై ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో మోడీ ప్రభుత్వం పోలీసులతో రైతుల పై లాటిఛార్జ్ చేయడం, కాల్పులు జరపడం, బాష్ప వాయువులు ఉపయోగించడం వల్ల ఇప్పటికే ఇద్దరు రైతులు చనిపోయారని వందలాది మంది క్షతగాత్రులు కాబడ్డారని ఇప్పటి కైనా కేంద్రంలో ఉన్న మోడీ రైతులకు గత పోరాటంలో ఇచ్చిన హామీ ప్రకార మైన వెంటనే మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరకల్పించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఎస్ కె ఎస్ ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న పోరా టానికి పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్ ఖాన్, సీనియర్ నాయకులు వజీర్ బేగ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముస్తఫా, నర్సింలు, సాధకలి, సంజీవరెడ్డి, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రుబీనా బేగం, ఆర్ లక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అభినందనలతో ఎండి మహబూబ్ ఖాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు సిరిసిగా లక్ష్మణ్ యాదవ్‌కి ఘననివాళులు

– జహీరాబాద్ మండల బీజేపీ సీనియర్ నాయకులు



**జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

తెలంగాణ సాధన తెలంగాణ ఉద్యమంలో భాగంగా తన ప్రాణాలకు లెక్క చేయకుండా తన ప్రాణాలను కోల్పోయి తెలంగాణ అమరవీరుడు సిరిసిగా లక్ష్మణ్ యాదవ్ కి వారి స్వగ్రామం హోతి (బి) గ్రామంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జహీరాబాద్ మండల అధ్యక్షుడు ఎంజి దుర్గయ్య, బీజేపీ సీనియర్ నాయకులు విశ్వనాథ్ యాదవ్, నాయకులు ప్రతాప్ రెడ్డి, సంగారెడ్డి, సురేష్ పూరి, అప్పం శ్రీకాంత్, రాజు యాదవ్, రవీందర్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

– 2003 2004 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళ్ళకల్ విద్యార్థులు



**మనోహరాబాద్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి)** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2003 2004 లో గల పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని పలు జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు . ఆదివారం, ఏర్పాటుచేసిన పూర్వపు విద్యార్థినిలు విద్యార్థులు ఒక కుటుంబం లాగా కలుపుకొని ప్రధాన ఉపాధ్యాయులతో పాటు పాత రోజులు గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అందరూ కలిసిమెలిసి ఎప్పటికీ ఇలాగే ఉండాలని ఇలా విద్యార్థిని విద్యార్థులు కలవడంతో ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులతో అప్పటి జ్ఞాపకాలు ఉపాధ్యాయులు పంచుకున్నారు. అనంతరం వంటలు చేసి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఒకరిని కి ఒకరు వండిన వంటకాలు వడ్డిస్తూ కుటుంబం లాగా ఉండాలని సూచించుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత విద్యార్థిని విద్యార్థులను కలవడం ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు సౌకర్యంగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలు

– రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్



**మనోహరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి)** వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉద్దేశంతో రైల్వే శాఖ అండర్ పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ తెలిపారు. కూచారం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ లో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 1500 రైల్వే అండర్పాస్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,41000 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమం లో దక్షిణ మధ్య రైల్వే అద్వర్యంలో 57 కొత్త రైల్వే ప్రాజెక్టులు ప్రకటించారని. అందులో బాగంగా మనోహరాబాద్ మండల కేంద్రంలోని కూచారం, రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి కు సోమవారం శంకుస్థాపన లో ఆయన పాల్గొన్నారు. మనోహరాబాద్ రైల్వే స్టేషన్ మాస్టర్ సురేంధర్, 204,205 కూచారం, రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జులు మంజూరు వల్ల,ప్రయాణీకులకు ,వాహనాదారులకు ఇబ్బందులకు గురికాకుండ ప్రయాణ%శీ% సులభతరం కావటం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు నరేంద్ర చారి ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ ,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , జిల్లా సీనియర్ నాయకులు ఠాగూర్ లక్ష్మణ్ సింగ్, మండల ఉపాధ్యక్షుడు నరేష్ గౌడ్ ,కల్లకల్ గ్రామ అధ్యక్షుడు మల్లేష్,యాదగిరి,ఆనంద్ తదితరులు పాలగొన్నారు. మనోహరాబాద్ కు చెందిన జి ఎం జి పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆనందపరిచాయి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ బహుమతులను ప్రధానం చేశారు.

**ప్రోటోకాల్ పాటించని రైల్వే అధికారులు**

మనోహర బాద్ మండలం కూచారం రైల్వే అండర్పాస్ శంకుస్థాపన కార్యక్రమ శిలాఫలకంపై రైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తాయి శిలాఫలకంపై గవర్నర్ తమిళసై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, రావు సాహెబ్ పార్టీ దానివే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ సిద్దిపేటకు చెందిన జడ్పీ చైర్మన్ రోజా రాణి ని వేయడం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మెదక్ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ పేరు లేకపోవడంతో పార్టీ నాయకులు అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి రగోతం రెడ్డి యాదవ రెడ్డి డి శ్రీనివాస్ తో పాటు చివరగా ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పేరు ఉండడం పార్టీ శ్రేణులు అసంతృప్తిని వ్యక్తం చేశాయి ఈ విషయంపై రైల్వే స్టేషన్ మాస్టర్ సురేందర్ ను వివరణ అడగగా శంకుస్థాపన శిలాఫలకాలు రైల్ నిలయం నుండి వచ్చాయని ఈ విషయంపై రైల్వే అధికారులకు తెలుపనున్నట్లు ఆయన చెప్పారు.

### ప్రథమ వార్షికోత్సవానికి

## ముస్తాబు అవుతున్న శ్రీ బగలాముఖి శక్తిపీఠం

– హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేటలో వెలసిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం అనతి కాలంలోనే ఎందరో భక్తుల కోరికలను తీర్చుతూ వారికి ఉపశమనం కలిగిస్తూ మనశ్శాంతిని ప్రసాదిస్తున్నారు అని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక్క సంవత్సరంలో రోజురోజుకు భగలాముఖి దేవతను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. భవిష్యత్తులో భక్తుల సహకారంతో ఇంకా ఎంతో అభివృద్ధి చెందుతుందనీ ఆకాంక్షిస్తున్నాను అని హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ ఉన్నారు. శ్రీ శృంగేరి పీఠాధిపతులు శ్రీ భారతీ తీర్థ స్వామి వారు శ్రీ భగలాముఖి శక్తిపీఠాన్ని శృంగేరి శారదా పీఠం వారి ఆధీనంలో వారి ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యక్రమాలు చేయడానికి అంగీకరించి శ్రీ బగలాముఖి ఉపాసకులు శ్రీ శాస్తుల వెంకటేశ్వర శర్మ కొన్ని రోజుల క్రితం ఆశీర్వదించి ఉన్నారు. ఈనెల 28, 29వ తారీఖు నాడు జరిగే వార్షికోత్సవానికి శ్రీ భగలాముఖి శక్తిపీఠం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగినది. శ్రీ భగలాముఖి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరూ భక్తులను ఆహ్వానించడంలో నిమగ్నమై ఉన్నారు. ఎందరో భక్తులు విదేశాల నుండి ఇతర రాష్ట్రాల నుండి దేశంలో నలుమూలల నుండి శ్రీ భగలాముఖి అమ్మవారి దర్శనానికి వస్తున్నారు అని,విషయాన్ని గుర్తించి స్థానిక ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొంది శ్రీ భగలాముఖి తరఫున మేము అందిస్తున్న అన్న ప్రసాదాన్ని స్వీకరించి శ్రీ భగలాముఖి అమ్మ కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు,

## మాజీ మున్సిపల్ చైర్మన్ బహిరంగ చర్చకు రావాలి


– అంబేద్కర్ మాల సదర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర పురుషోత్తం




**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :** గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నాని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స్ తప్పుడు మాటలు చెప్పాడని అతనికి ఏ మాత్రం దళితుల పట్ల చిత్తశుద్ధి ఉన్నా ఎల్లమ్మ తల్లి సాక్షిగా సర్వే నెంబర్ 1551 లో గల ఈ భూమి ఎస్సీ మాల కులస్థుల గోరీల స్థలం కాదని ప్రమాణం చేయాలని లేని ఎడల బేషరతు గా క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ మాల సదర్ సంఘం నాయకులు జగన్, పురుషోత్తం డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో వారు మాట్లాడారు. మాజి మున్సిపల్ చైర్మన్ రాజనర్స్ తమ కులం నీ అడ్డుపెట్టుకొని కబ్జా చేస్తున్నామని తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. సిద్దిపేట అభివృద్ధి లో తమ కుల సంఘం పాత్ర ఎంతో ఉందని పట్టణంలోని పలు ప్రభుత్వ భవనలకు తమ కులానికి చెందిన స్థలాన్ని ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజనర్స్ సిద్దిపేట అభివృద్ధి కి ఒక గజం స్థలం ఇచ్చారా, ఇస్తే బహిర్గతం చేయాలన్నారు. గతంలో కిరాణా షాపు నడిపే నీవు ఇప్పుడు కోట్ల రూపాయలకు ఎలా పడగేతవ్ అని ప్రశ్నించారు. రాజనర్స్ అబద్ధాలు అడడం మంచిది కాదని వెంటనే తన పద్ధతి మార్చుకోవాలని బేషరతు గా క్షమాపణ చెప్పి బహిరంగ చర్చకు స్థలం సమయం చెప్పాలని సవాల్ చేశారు. ఈ సమావేశంలో సాకి ఆశయ్య, గ్యాదరి రాజారాం, రవి , బాలమల్లు, బుర్క బాల్ నర్సు, పిట్టల చంద్రయ్య, దువ్వల రాములు, చెట్లపల్లి పర్షయ్య, గ్యాదరీ కనకమల్లయ్య, ఉషయ్య, నర్సింలు, ప్రవీణ్, మల్లేశం, రాకేష్, రజనీకాంత్, భూమయ్య, వాసు తదితరులు పాల్గొన్నారు.

### కేతకి సంగమేశ్వర ఆలయంలో

## ఎంపీ బీబీ పాటిల్ దంపతుల పూజలు



**ఝరాసంగం, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )** కేతకి సంగమేశ్వర ఆలయం లో ఎంపీ బీబీ పాటిల్ దంపతుల పూజలు దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శివుని పర్వదినం సోమవారం పురస్కరించుకొని కేతకి ఆలయ దర్శనానికి వచ్చిన ఎంపీ బీబీ పాటిల్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో వెలసిన అమృత గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం గర్భగుడి లోని కేతకి పార్వతి సంగమేశ్వర స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానం చేశారు.

### లింగాయత్ నిత్య

## అన్నదాన సత్రం ప్రారంభం



**ఝరాసంగం, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం నూతన లింగాయత్ నిత్య అన్నదాన సత్రం ప్రారంభించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీ సురేష్, పీఠాధిపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు పటేల్, దేవదాస్, ఉదయ శంకర్ పాటిల్, అప్పారావ్ షట్కర్, కుప్పానగర్ రాశేఖర్ షట్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ ఎన్నిక పట్ల హర్షం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ గా కే.శ్రీనివాస్ రెడ్డి ని రాష్ట్రప్రభుత్వం నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భూమయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆనంద్, టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య, సీనియర్ నాయకులు బాగయ్యలు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 5 దశాబ్దాలుగా జర్నలిస్టు వృత్తిలో నీతి నిజాయితీ లకు కట్టుబడి జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ పదవి అనేది ఆయనకున్న సుదీర్ఘ అనుభవానికి దక్కిన గౌరవంగా భావించాలని అన్నారు. గత పదేళ్లుగా అన్యాయానికి గురవుతున్న జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి హయాం లో తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

## ప్రజావాణికి 45 దరఖాస్తులు



**సిద్ధిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఓక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 45 దరఖాస్తులు వచ్చాయి. అన్నారు కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటితో నిండిపోయిన మోరీలు....

**పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతేక అధికారులు... రోగాల బారిన పడుతున్న కాలనీ వాసులు.**

పరిగి, ఫిబ్రవరి 26: (ప్రజా జ్యోతి)

పరిగి మండల పరిధిలోని మిట్టకోడూర్ గ్రామం ఎస్సీ కాలనీలోని మోరీలలో మురుగునీటితో పాటు చెత్త పేరుకుపోయి నీరు ఎటు పోలేని పరిస్థితి నెలకొంది దీంతో ఎస్సి కాలనిలో దుర్వాసనతో పాటు దోమ కాటుకు గురైన కాలనీ ప్రజలు, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, వ్యాధిల బారిన పడుతున్నారు. మోరీలలో పేరుకుపోయిన చెత్తను తీసి నీటి నిలువా సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీ అధికారులకు (కార్యదర్శికి )పలుమార్లు చెప్పినప్పటికీ వారు స్పందించడం లేదని.. కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పట్ల పై అధికారులు, స్పందించి.. పలుమార్లు చెప్పిన సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులపై చర్యలు తీసుకొని ఇట్టి సమస్యను గ్రామస్థులు వెంటనే పరిష్కరించాలన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి):

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ



మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 173 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్.సి కార్పొరేషన్ మల్లేశం, జిల్లా సర్వే ల్యాండ్ అధికారి రామ్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. వీటిలో భూ సమస్యల కు సంబంధించిన దరఖాస్తుల తోపాటు ఆసరా పెన్షన్, పంచాయతీ రాజ్, డిస్ట్రిక్ట్రైబల్ వెల్ఫేర్, మెడికల్ డిపార్ట్మెంట్, డిస్టిక్ అగ్రికల్చర్, చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, ఈ ఈ పీఆర్, ఇంజనీరింగ్, శాఖ లకు సంబందించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

– వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,26(ప్రజా జ్యోతి):

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఈ నెల 26 నుండి 29 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా



పొదుపు చేయడం అలవాటు చేసుకోండి, ఆర్థిక లాభాలను ఆర్జించండి, సైబర్ స్మార్ట్ అవ్వండి అనే వాల్ పోస్టర్లను బ్యాంకు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. 28, 29 తేదీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 29న తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించి అవగాహన కార్యక్రమంలో వ్యాసరచన , నినాదాలు, పోస్టర్ మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు, వివిధ బ్యాంకుల మేనేజర్లు శ్రావణి, గంగాధర్, శృతి, మమత సర్వరాజు ఖా, హఫీజ్ నవాజ్ ఖాన్ లు పాల్గొన్నారు.

## తీగాపూర్ లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**45 లక్షల హెచ్ఎండిఏ నిధులు.**
**పాల్గొన్న జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ**

కొత్తూరు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో సోమవారం షాద్నగర్





ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. 45 లక్షల హెచ్ఎండిఏ నిధులతో తీగాపూర్ నుండి ఫాతిమా ఐటిఐ కాలేజ్ వరకు సిసి రోడ్డు వేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పద్మారావు,బిఆర్ఎస్ నాయకులు మైసగళ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి,తీగపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి)

మోమిన్ పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద. 10 లక్షలతు



సిసి రోడ్డులో ఎస్సీ కాలంలో వేయడం జరుగుతుందిపార్టీ కొరకు తను ఎంతో కష్టపడి మెజార్టీ ఇచ్చామని చెప్పారు విజయం సాధించామని.గడ్డం ప్రసాద్ కుమార్ గెలిపించుకున్నామని చెప్పడం జరిగింది అంతేకాకుండా స్పీకర్గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత దుర్గం చెరువు విలేజ్ కి సిసి రోడ్డు శాంక్షన్ చేయడం జరిగింది పార్టీ కార్యకర్తలు ఆయన కృతజ్ఞతలు చెప్పడం జరిగింది మా ఊరు ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెప్పడం జరిగింది. బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్. దుర్గం చెరువు విలేజ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రమేష్ పటేల్. ఎస్సీ



సెల్ మండల అధ్యక్షుడు ఎల్ కృష్ణ. బంటు వెంకటేశం. చిన్న గొల్ల శ్రీనివాస్. వార్డ్ మెంబర్ మంగలి లక్ష్మయ్య. మాక్ ధూమ్. ఫక్రుద్దీన్. పక్కిరి ముగ్గులు. పల్లె నరసింహులు. ఎల్ ఆనందం. సాయం ముల్ల మొగులయ్య. ఎర్ర నాగు మల్లయ్య. తలారి మొగులయ్య. ఎం జనార్ధన్. కంకంటి శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్దలు చిందులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## పరిగి డిఎస్పీ ని వెంటనే సస్పెండ్ చేయాలని మర్చి- 4న వికారాబాద్ ఎస్పి ఆఫీస్ ముట్టడిస్తాం - ప్రజా సంఘాల ఐక్య వేదిక పిలుపు

దోమ,ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :

భూ వివాదలో జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులతో అంటకాగుతూ బాధితుడు అయూబ్ అనే వ్యక్తిని బెదిరించి, ఖాస్తు విడిపించి అధికార పార్టీ భూ కబ్జాదారులకు భూమి కబ్జా ఇప్పించి, అవినీతి అక్రమాలకు పాల్పడిన పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం దోమ మండలం డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ సంధర్భంగా ఎల్ హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షులు హెచ్. సత్తయ్య, నాయకులు మాట్లాడుతూ... దోమ మండలం, ఉదన్ రావ్ పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ అనే వ్యక్తి తిమ్మాయిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ - 50/%ఖ%/1 లో విస్తీర్ణం :1-09 ఎకరాలు 2018లో కొనుగోలు చేసి ఆరు సంవత్సరాలుగా ఖాస్తులో ఉన్నారు. కాని అధికార పార్టీకి అనుచరులు కొందరు అయూబ్ భూమిని పరిగి డీఎస్పీ కరుణసాగర్ రెడ్డి, అప్పటి దోమ ఎస్సై రవి సహకారంతో అక్రమంగా కబ్జా చేశారు. బాధితుడు దోమ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా అప్పుడున్న ఎస్ఐ రవి కనీసం ఫిర్యాదు కూడా తీసుకోలేదు. దరఖాస్తు తీసుకోవాలంటే ఖర్చు అవుతుందని 30 వేల రూపాయలు బాధితుల దగ్గర అప్పుడున్న ఎస్ఐ రవి గారు ఫోన్ పే ద్వారా ఆయన అనుచరులకు 30 వేయిల రూపాయలు తీసుకోవడం జరిగింది.అయినా కేసు నమోదు చేయలేదు. అందుకని డీఎస్పీ గారికైనా ఫిర్యాదు ఇద్దామని డీఎస్పీ గారి దగ్గరికి వెళ్తే ఆ కబ్జా చేసే వాళ్ళు అధికార పార్టీ అనుచరులు మేమేం చేయలేము అని అక్రమార్కుల కాగితం కూడా చూడకుండా ఏకపక్షంగా కబ్జాదారులకు సహకరిస్తున్నారు. వారిని ఎస్సై,డీఎస్పీ కనీసం పిలిచి మాట్లాడలేదు. కబ్జా దారులతో కుమ్మకై బాధితులకు అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు చట్టావిరుద్ధంగా కబ్జాలు చేస్తే వారితో కుమ్మకై బాధితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేస్తామని ప్రజలను మోసం చేసే అధికారుల వల్ల సమాజానికి నష్టమన్నారు. ప్రజా సేవకులు గా ఉంటామని అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాయడం సిగ్గుచేటు అన్నారు. పరిగి డీఎస్పీ గతంలో ఓ భూమి సివిల్ విషయంలో కూడా గిరిజన యువకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఆ



కేసువిషయంలో డీఎస్పీ ఆఫీసులో పంచాయితీ పెట్టి ఆ గిరిజన యువకులకు1.30 కోట్ల రూపాయలు ఇపిస్తానని డీఎస్పీ సెట్టిల్మెంట్ చేసి చివరకు ఆ గిరిజన యువకులను డీఎస్పీ మోసం చేశారని, ఈ విధంగాగా అనేక సివిల్ కేసులలో అనేక మంది బాధితులను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఎస్సి, ఎస్టీ కేసులలో బాధితులను ఇబ్బందులకు గురిచేశాడని, ఇలాంటి డీఎస్పీ వల్ల పరిగి, కోడంగల్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. ఈలాంటి చట్టావ్యతిరేక కార్యకలపాలు చేస్తున్న పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే చర్యలు తీసుకోకపోతే మార్చి-4 న ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ ఎస్పి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం రఘురామ్, సత్తయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములను లాక్కున్న చరిత్ర కేసీఆర్ ది

దళితులను అంటరాని వారిగా చూసింది బిజెపి

షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్

కొత్తూరు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద దళితులకు ఇచ్చిన ప్రభుత్వ అసైన్డ్ తదితర భూములను కెసిఆర్ ప్రభుత్వం లాక్కుందనీ దళితులను నిలువు నీడ లేకుండా చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్ విమర్శించారు. సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఆరు మండలాలకు చెందిన పార్టీ దళిత నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎర్రోళ్ల జగన్ మీడియాతో మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోమంది నిరుపేద దళితులకు ప్రభుత్వ భూములు పంపిణీ చేస్తే వాటిని కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక లాక్కున్నారని, వారిని నడిరోడ్లపై వేశారని పేర్కొన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ కులమతాల పునాదులపై పాలన సాగిస్తుందని గ్రామాల్లో ఎక్కువ తక్కువ అసమానతలను సృష్టించి దళితులను గ్రామాలకు దూరంగా ఉండేలా చేస్తుందని ఆరోపించారు. కులమతాల పునాదుల పైన బీజేపీ రాజకీయం ఇమిడి ఉందని వారు చేసే రాజకీయ విధ్వంసాలతోనే పచ్చని గ్రామాల్లో కులమత విభేదాలు నడుస్తున్నాయని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై దాడులు చేస్తున్న బిజెపి నాయకులను నమ్మొద్దని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని బలపరచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అసైన్డ్ భూములను పట్టాలుగా మార్చే అవకాశం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి దళిత బహుజన మైనార్టీలు ఆదరించాలని




కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షులు నాగి సాయిలు, ఉమ్మెంత్యాల అత్తయ్య, జాకాని రవి, దుర్గని శీను, నాగిల్ల శ్రీశైలం, జంగయ్య, నందిగామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహ స్వామీ సన్నిధిలో ఐ టీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

రామగుండం ఎమ్మెల్యే రాజ్ టాకుర్

కీసర. ఫిబ్రవరి.26.(ప్రజా జ్యోతి)

కీసర మండల పరిధిలోని శ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి




దేవస్థానంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం మొదటి రోజు స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , రామగుండం ఎమ్మెల్యే రాజ్ టాకుర్ , తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ , వీరికి ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ , ధర్మకర్త శ్రీహరి , వేదపండితులతో కలిసి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు మొదట శ్రీ స్వామి వారి దర్శనమనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు . అనంతరం నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వజ్రష్ యాదవ్ ,జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ ,కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ, నాయకులు కోల క్రిష్ణ యాదవ్, మధు యాదవ్ , శివలింగాల శ్రీనివాస్ గౌడ్ ,రామిడి శ్రీనివాసరెడ్డి, ఇ. శ్రీనివాస్ ,బక్కని నర్సింగ్ రావు , విజయ రెడ్డి, హరి బాబు గౌడ్,రవి , ఇ.సత్యనారాయణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని రక్షించండి

కీసర. ఫిబ్రవరి.26(ప్రజా జ్యోతి)

నాగారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 291.354.370 లో వందల కోట్ల రూపాయల విలువ గల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమార్కులు పక్కన పట్ట సర్వే నంబర్ వేసి ప్రభుత్వ భూమిని కలుపుకొని గృహ నిర్మాణ ప్లాట్స్ వేసి అమాయక ప్రజలకు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారనీ కావున తక్షణమే సర్వే నంబర్ 291.354.370 లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి ప్రభుత్వ భూములుగా నోటీసులు ఏర్పాటు చేసి కంచే ఏర్పాటు చేయాలని మేడ్చల్



జిల్లా కలెక్టర్ కి కీసర మండల ఆర్ డి ఓ , తహశీల్దార్ లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాగారం మునిసిపాలిటీ ప్రజా ప్రతినిధులు, పౌరులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బొంకూర్ శివాలయంలో శివలింగ ప్రతిష్టాపన

-రాములు శివస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ

తాండూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :-

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ అనుబంధ గ్రామం బొంకూరు గ్రామ శివారులోని శివాలయంలో శివలింగ ప్రతిష్టాపన, కలశం, రాములు శివ స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివ స్వాముల మొహం పడిపూజ కార్యక్రమం అనంతరం బిజ్వార్, బొంకూరు గ్రామాలకు చెందిన మహిళ భక్తులు,గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని



మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయని ప్రతి సంవత్సరం అభివృద్ధి పరచేందుకు అందరి సహకారం తీసుకుంటామన్నారు. స్వామివారి దయ కృప వల్ల అందరూ ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బిజ్వార్ సర్పంచ్ బొంకూర్ వాస్తవ్యులు ద్యావరీ నరేందర్ రెడ్డి, బిజ్వార్ యువ నాయకుడు బోయిని శ్రీనివాస్, శివ స్వాములు మహిళల భక్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి దేవుడు ఇచ్చిన వరం..!

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):

కళ్యాణ లక్ష్మి నిరుపేదలకు దేవుడు ఇచ్చిన వరం లాంటిదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను



అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమార్ స్వామి, బాల్రెడ్డి, లింగం గౌడ్, అంజయ్య, శివకుమార్, రాంరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగప్పగూడ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

సర్పంచ్ రహిమా బేగం

సింగప్పగూడ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్తులు

చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):

ఐదేళ్ల పదవి కాలంలో గ్రామ అభివృద్ధికి సహకరించి మావెన్నంటే ఉన్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామని సింగప్ప గూడ గ్రామ సర్పంచ్ రహిమా బేగం అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగప్పగూడ గ్రామ పంచాయితీ పాలక వర్గంను సోమవారం చేవెళ్ల బిజేపి సీనియర్ నాయకులు మల్గారి రమణా రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అలీ, గ్రామ పెద్దలు, గ్రామస్తులందరు కలిసి సర్పంచ్ రహిమాబేగంని, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం





నిర్వహించారు. ఐదేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ పాలక వర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రహిమ బేగం మాట్లాడుతూ....గత ఐదేళ్ల క్రితం సింగప్పగూడ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు,వార్డు సభ్యులకు, యువకులు,మహిళలకు, ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, ఏమిచ్చిన మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. సింగప్పగూడ గ్రామ ప్రజలకు జీవితాంతం అండగా ఉంటానని. నా సుదీర్ఘ రాజకీయ అనుభవం లో సర్పంచ్ పదవీకాలంలో గ్రామస్తులు, వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఐదేళ్ల పాటు గ్రామ సర్పంచ్ గా నన్ను ఆదరించి గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మెట్‌పల్లి
# టీఆర్ఎస్ మున్సిపల్ కో-అప్షన్ సభ్యుడు మాధవ్ రెడ్డి



**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) :** మెట్‌పల్లి పట్టణ మున్సిపల్ కో - అప్షన్ సభ్యుడు మాధవ్ రెడ్డి హైదరాబాద్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాధవ్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి జరుగుతుందని అందుకే జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరానని ఆయన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రభుత్వ ఫలాలు పేద ప్రజలకు చేరాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ వాల్లే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణాల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ పరిపాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాధవ్ రెడ్డికి శాలువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీలో అందరు కలిసి మెలిసి పనిచేసి అభివృద్ధికి తొడ్పడాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు.

# దుకాణదారులు పరిశుభ్రతను పాటించాలి

– మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ





**సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణంలోని 13వ వార్డు పెద్ద బజార్ లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ సోమవారం ప్రత్యేక స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ దుకాణదారులు వారి దుకాణాల నుండి వెలువడే చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తలుగా విభజించి పురపాలక సంఘ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులు చెత్తను ఇష్టం వచ్చినట్టు రోడ్లపై, మురికి కాలువలలో పడవేయకుండా ప్రతి ఒక్కరూ వారి వారి దుకాణాల యందు డస్ట్ బీన్స్ ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఊరిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సిరిసిల్ల పట్టణంలో నిత్యం అనేక మందితో సందడిగా ఉండే ప్రముఖ వ్యాపార సముదాయాలు గల పెద్ద బజారులో (పారిశుధ్య నిర్వహణపై) స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు దుకాణదారులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇక్కడి మురికినీటి పారుదల వ్యవస్థ ను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన మురికి కాలువల్లో ఉన్న శిల్టాను తొలగించాలని, నిత్యం అనేక మందితో రద్దీగా ఉండే పెద్ద బజార్ లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతూ అధికారులు ఎప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట వెంట అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, మోచే సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓటరికరి దేవరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఉమార్, మున్సిపల్ సిబ్బంది, వివిధ వ్యాపారస్తులు దుకాణదారులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేడు మరో రెండు గ్యారెంటీలు అమలు

- 500గ్యాస్ సీలిండర్,
- గృహజ్యోతి పథకం 200 యూనిట్లు
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ఫిబ్రవరి26( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరొక్క రెండు గ్యారెంటీలను అమలు చేయనుందని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు..ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు నిజమైన ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రజల వద్దకే నిజమైన ప్రజా పాలన అందించే దిశగా అడుగులు పడ్డాయన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్ ప్రయాణం, చేయూత కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నేడు చెవెళ్ల వేదికగా ప్రియాంక గాంధీ చేతుల మీద కాంగ్రెస్ పార్టీ మరో రెండు గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం కింద 500 వందలకు గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాము అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మాట తప్పేదు లేదని,మడమ తిప్పే అలవాటు లేదన్నారు.పార్టీలకు అతీతంగా అర్హులకు ఈ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ప్రజల ఎవరు కూడా భయాందోళనకు గురికావద్దని ఏమైనా సమస్యలు ఉంటే తెలియాజేయాలని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.

# వేసంగి పంటకు సాగునీరు

– డి 83 కెనాల్ నుంచి సాగునీరు అందించాలని సిఈని ఆదేశించిన శ్రీధర్ బాబు



**మంథని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** మంథని ప్రాంత రైతులకు డి 83 కెనాల్ నుండి సాగు నీరు పెంచి వెంటనే మంగళ వారం ఉదయం వరకు అందించాలని ఎస్సారెస్పీ సిఈ సుధాకర్ రెడ్డిని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశించారు. డి83 కెనాల్ నుండి గుండారం, కమాన్ పుర్, రామగిరి, ముత్తారం,మంథని మండలాల గ్రామాల రైతుల పొలాలకు వెంటనే మంగళ వారం ఉదయం వరకు సాగు అందించాలని చీఫ్ ఇంజనీర్ (సి ఇ )సుధాకర్ రెడ్డిని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశించారు.డి83 పైనుండి వదిలే వాటర్ ను అక్కడక్కడ మోటర్లు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మోటర్లు పెడుతున్నట్లు తెలిసినందున ఎలాంటి పర్మిషన్ లేని మోటర్లకు కరెంట్ కట్ చేసి అయినా మా రైతులకు నీళ్లు అందించాలని సి ఈ ని ఆదేశించారు.గుండారం రిజర్వాయర్ నుండి వెంటనే నీటి విడుదల చేసి మా ప్రాంత రైతుల పొలాలకు ఎలాంటి నష్టం జరుగకుండా రైతులందరి పొలాలకు సాగు నీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.

## డివిజన్ అధికారిగా నియామకమైన
# అన్వర్‌ను సన్మానించిన మండల నాయకులు

**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) :** మెట్‌పల్లి మండలం పంచాయతీరాజ్ కార్యాలయంలో మెట్ పల్లి డివిజన్ అధికారిగా అన్వర్ నియమితులైన సందర్భంగా సోమవారం ఆయనను బిజెపి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, తోగిటి ఎంబీర్ మానేరు, ఎక్స్ ఎంపీటీసీ గడ్డం రాజారెడ్డి, వెంకటరమణ చారి, తిరుపతిరెడ్డి, లింగారెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మంథని ఐసీడీఎస్ సీడీపీఓ పద్మశ్రీ పై ఆర్జెడి విచారణ

– మంథని సిడిపిఓ కార్యాలయంలో కదులుతున్న అవినీతి డొంక
– అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన పద్మశ్రీ



**మంథని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** సోమవారం మంథని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ పద్మశ్రీ పై విచారణ మొదలైంది.వరంగల్ ఆర్జేడీ ఝాన్సీ విచారణ అధికారిగా అన్ని కోణాల్లో ఉద్యోగుల నుండి వాంగ్మూలం నమోదు చేస్తున్నారు. రాష్ట్ర కమీషనర్/ డైరెక్టర్ కు సిడిపిఓ పై అందిన ఫిర్యాదు మేరకు ఆఘమేఘాల మీద ఆర్జెడి ఝాన్సీ విచారణకు వచ్చారు. విచారణ సాయంత్రం వరకు కొనసాగింది. రాష్ట్ర స్థాయి అధికారులకు పూర్తి నివేదిక అందించిన తర్వాత తదుపరి చర్యలకు ఆదేశాలు జారీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైన ఎనిమిది ఏండ్ల తర్వాత మంథని సి.డి.పి. ఓ. పై వచ్చిన ఆరోపణలపైనే కాకుండా ఇన్ని ఏండ్లుగా మంథని ప్రాజెక్టులో సాగిన అవినీతి, దురహంకార పర్వం, అక్రమాలకు సహకరించిన వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏది ఏమైనా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పద్మశ్రీ వ్యవహారం మంథని ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. సిడిపిఓ గోదావరిఖనిలో ఉంటూ మంథనిలో హౌస్ రెంట్ అలవెన్స్, వాహనాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ వెహికల్ అలవెన్స్ కాజేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 8 సంవత్సరాలుగా మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో తిష్ట వేసిన సిడిపిఓ పద్మశ్రీ వ్యవహారం ఓ మాయని మచ్చగా మిగిలిపోనున్నది.

## గంగ గుళ్ళ వద్ద నిర్మించే
# వంతెనకు శ్రీపాద వారధిగా నామకరణం చేయాలి

– కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు మద్దెల రాజయ్య



**మంథని ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** మంథని సమీపంలోని గోదావరి నది పై వంతెన నిర్మాణానికి 125 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఐటీ శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు మద్దెల రాజయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్ విభజన ప్రక్రియలో మంథని నియోజక వర్గంలోనీ 5 మండలాలు జయ శంకర్ భూపాల పల్లి జిల్లాలో చేర్చడంతో మంథని లో వ్యాపార వాణిజ్య రంగాలు పూర్తిగా దెబ్బతిని వ్యాపారస్తులు దుకాణాల కిరాయి చెల్లించలేని దుస్థితి దాపురించిందనీ అన్నారు.ఇక్కడి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు స్వార్థ ప్రయోజనాల కోసం మంథని నీ మున్సిపాలిటీగా మార్చడంతో ఉపాధి హామీ పథకం కూలీలు జాబ్ కార్డులు రద్ధయి రోడ్డున పడ్డారనీ విమర్శించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం మూడేళ్ల కే పగుళ్లు ఏర్పడి లక్షకోట్ల ప్రజా ధనం నీళ్ళ పాలు అయ్యాయన్నారు.శ్రీధర్ బాబు చొరవతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి తూర్పు మండలాలు సస్యశ్యామలం కానున్నాయని అన్నారు.మంథని గోదావరి నదిపై నిర్మించే వంతెనకు శ్రీపాద వారధి అని నామకరణం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పదవ తరగతి పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ముస్తాబాద్, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక మాతృశ్రీ గార్డెన్లో పదవ తరగతి పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హార్డ్ వర్క్ చేయాలని,కష్టపడే తత్వమే విజయాలను మన ధరికి చేరుస్తుందన్నారు .ఏ పరిస్థితుల్లోనైనా తాము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండా ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతోప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చిన వారంతా యావరేజ్ స్టూడెంట్స్ అన్న విషయాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా చదువుపై శ్రద్ధ చూపాలని, ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు వాటర్ బాటిలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి భీమ్ శర్మ,సీఐ సదన్ కుమార్, స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి, సైకాలజిస్టు స్వామి,శ్రీనివాస్, ప్రవీణ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### వ్యవసాయ పర్యవేక్షణ.. ఉపాధి పరిశీలన



**కొడిమ్యాల,ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):ప్రొఫెసర్** జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల బాబు జగ్జీవన్‌రామ్ అగ్రికల్చర్ కళాశాల,రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాలుగోవ సంవత్సరం చదివే విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి,వర్షం నీటి సంరక్షణ నిర్మాణాలు వాటి ఉపయోగం గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఓ సతీష్, విద్యార్థులు రేవంత్, సాయికిరణ్, శ్రీకాంత్, సంతోష్, రాజ్ కుమార్, వేణుమాధవ్, రాజవర్ధన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో
## ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**సుల్తానాబాద్,ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 25వ తేదీ ఆదివారం కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంపు,కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా ఎస్ సృజన్,ఏ విశ్వాస్ కట విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే అవసరమన్నారు.

## పౌర హక్కుల దినాన్ని
# పకడ్బందీగా నిర్వహించాలి

తాసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేసిన ప్రజాసంఘాల నాయకులు



**మంథని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** ప్రతినెల చివరి తేదీన నిర్వహించే పౌర హక్కుల దినాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ప్రజా సంఘాల నాయకులు మంథని తాసిల్దార్ కు సోమ వారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పౌర హక్కుల దినాన్ని తూతూ మంత్రంగా కాకుండా అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పకడ్బందీగా నిర్వహించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పౌర హక్కుల దిన కార్యక్రమంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొని గ్రామంలో దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయాలని సామాజిక సమస్యలను పరిగణలోకి తీసుకోవాలనీ ప్రతి సమస్యపై సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంథని మండల కన్వీనర్ కాసిపేట పోశం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, దళిత ప్రజా సంఘాల నాయకులు కన్నూరి బాపు, తోకల మల్లేష్, అక్కపాక కుమార్, రామగిరి కుమార్‌లు పాల్గొన్నారు.

# బీజేపీ వ్యతిరేక విధానాల పట్ల నిరసన

– ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత కిసాన్ మోర్చా, సిపిఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటపై గిట్టుబాటు ధరగా 50 శాతం మద్దతు పెంచాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. రైతుల యొక్క అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలని, విద్యుత్తు సవరణ చట్టం బిల్లును ఆమోదించవద్దనే డిమాండ్లతో రెండు సంవత్సరాలు జరిపిన ఉద్యమానికి మోడీ ప్రభుత్వం దిగివచ్చి, డిమాండ్లన్నిటి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాలలో ఎన్నికలకి పోయారని, రైతాంగాన్ని నమ్మించి, మోసం చేసి మోడీ ఓట్లు వేయించుకున్నారని అన్నారు. చివరికి మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ఢిల్లీ, హర్యాన, పంజాబ్ ప్రాంతాలలో రైతాంగం తీవ్రమైన పోరాటాలు చేస్తున్నదన్నారు. ఈ పోరాటాలను అణిచివేస్తున్న క్రమంలో అరెస్టులు, కేసులతో పాటు జైలు పాలు చేస్తున్నారని, శుభకరం అనే రైతు పోలీసు లాంటి దెబ్బలు మరణించడం జరిగిందన్నారు. పార్లమెంటులో మందబలం తోటి మోడీ ప్రభుత్వం చర్యలకు పాల్పడుతూ పోలీసులతో అరెస్టులు, జైల్లలో పెడుతూ బయోత్పతాన్ని సృష్టిస్తున్నదన్నారు. ఇది ఒక రకంగా వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న కోట్లాది రైతు కూలీలలపై కాదని, ఆదానీ, అంబానీల మోకాళ్ళ దగ్గర పెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. దీని మూలంగా రైతులకు ఇచ్చే అనేక రకాల సబ్సిడీలు ఎరువులు, క్రిమిసంబరక మందులు, రైతు బీమా, జీవిత బీమా తదితర అంశాలన్నిటిని కూడా మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలో జరిగిన రైతు ఉద్యమంలో 750 పైగా రైతులు మోడీ ప్రభుత్వం వల్ల చనిపోయారన్నారు. కుటుంబ పరిహారంగా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్లోని లఖింపురాలో రైతులపై జరిగిన దాడిలో మరణించిన రైతు కుటుంబాలకు కూడా పూర్తిస్థాయిల పరిహార ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఉన్న రైతులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం సాగు చట్టాలను ఉపసంహరించుకోకపోతే మోడీ ప్రభుత్వాన్ని వామపక్షాలు, ప్రజాతంత్ర వాదులు, రైతులు, రైతు కూలీలు గద్దె దించక తప్పదని హెచ్చరించారు.

## పోలీస్ జాగీలం 'దియా' ను అభినందించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్ , ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి : ఎనిమిది నెలల పాటు కానిమొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగీలం దియా ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారి.ప్రేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొంది%శ్రీ%న దియా జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమని అన్నారు. పోలీస్ జాగీలం దియా కు హ్యాండ్లర్ గా వ్యవహారిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ మహేంద%బ% ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు,సిబ్బందికి ఈ సందర్బంగా ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 11 పోలీస్ జాగిలాలకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి. తెలుసుకున్నారు.జాగిలాల సంరక్షణ,వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,అడ్మిన్ ఆర్ఐ రవి,ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

పెనుబల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని భువన్నపాలెం గ్రామంలో శివరాత్రి మహాదిన పర్వ సందర్భంగా నీలాద్రిశ్వర స్వామివారి సన్నిధిలో మార్చి 5 నుండి 9వ తారీకు



వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. మార్చి 8వ తారీఖున స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సలహాదారులు మట్టా దయానంద్ హాజరయ్యారు. ఇంకా ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, వియ్యం బంజర సీఐ వెంకటేష్, ఎస్సై వెంకటేష్ మరి కొందరు పాల్గొన్నారు. మట్టా దయానంద్ ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినానికి ముస్తాబవుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున భక్తులు నీలాద్రిశ్వర ఆలయానికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు కావున భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి సదుపాయం, మంచినీటి సదుపాయం, స్నాన ఘట్టాలు, బాత్రూం సౌకర్యాలు, పార్కింగ్ ప్రదేశం, అన్నదానం, తీర్థ ప్రసాదాలు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ కు సూచనలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు, భద్రత వ్యవస్థను పటిష్టం చేయాలని పోలీస్ శాఖ వారికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం భక్తులకు అధికారులకు నాయకులకు కార్యకర్తలకు ముందుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో సిసి రోడ్లు నిర్మాణం

బోనకల్, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని గోవిందాపురం(ఏ)గ్రామంలో సోమవారం వెంకట్ రావమ్మ ఇంటి వద్ద నుండి షేక్ ఫకీర్ సాహెబ్ ఇంటివరకు 54 మీటర్లు,ఓటు రోశయ్య ఇంటి వద్ద నుంచి షేక్ నాగుల్ ఇంటి వరకు 60 మీటర్లు, స్థానిక ఎస్సీ కాలనీ



బడుగు లక్ష్మి ఇంటి వద్ద నుంచి మరీదు వెంకటేశ్వర్లు ఇంటి వరకు 45 మీటర్లు సుమారు ఆరు లక్షల సీసీ రోడ్లు మంజూరు చేయడంతో నిర్మాణపనులకు ఎంపిటిసి పారా శ్రీదేవి, గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు తో కలిసి శంఖుస్థాపన చేశారు.అదేవిధంగా ఆళ్లపాడు నుండి గోవిందాపురం మీదుగా ఆంధ్ర బోర్డర్ వరకు రెండు కోట్ల 90 లక్షల రూపాయల తారు రోడ్డు,గోవిందపురం(ఏ)ఎస్సీ కాలనీ నుంచి మోటమర్రి గ్రామం వరకు నాలుగు కోట్ల 20 లక్షలు కు రోడ్డు మంజూరు చేసినట్లు గ్రామ నాయకులు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గోవిందపురం ఎంపీటీసీ పారా శ్రీదేవి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాగం పాపారావు, గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరావు,గ్రామ కార్యదర్శి పరశురాం,పారా వెంకట మోహన్ రావు,గోవిందాపురం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాల్గోన్నారు.

# ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

చర్ల, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి: ఆదివాసి యువత కోసం భద్రాచలం పట్టణంలో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్ చేశారు. సోమవారం చర్ల మండల కేంద్రంలో కణితి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన జి ఎస్ పి ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశంలో పాల్గొన్న పూనెం సాయి దొర మాట్లాడుతూ ఏజెన్సీలోని ఆదివాసీలకు గిరిజన చట్టాలు, జీవోలపై సరైన అవగాహన లేక వారికున్న హక్కులకు దూరంగా ఉ ంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బూర్జువా రాజకీయ పార్టీలు ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి జీవితాలతో ఆటలాడుతున్నారని, ఆదివాసీలతో రాజకీయ పార్టీల జెండాలు మోపించడమే తప్ప వారి అభివృద్ధికి ఎంతమాత్రమూ కృషి చేయడం లేదని విమర్శించారు. రాజ్యాంగపరంగా వచ్చిన హక్కులను, చట్టాలను ఏ నాయకుడూ ఆదివాసీలకు తెలపడం లేదన్నారు. గిరిజన చట్టాలు అమలు కావాలన్నా, ఆదివాసీల భూములకు రక్షణ కావాలన్నా ఆదివాసి యువత న్యాయ కళాశాల



కోసం ఉద్యమించాల్సిందేనని పిలుపునిచ్చారు. చర్ల దుమ్ముగూడెం మండలాలలో ఆదివాసీల భూములను, ప్రభుత్వ భూములను గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు సొంత భూమిని కోల్పోయి అద్దె ఇళ్లలో ఉంటూ తమ భూములకు తామే కౌలు చెల్లించుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న గిరిజనేతరులపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఆదివాసీ బిడ్డలు న్యాయ విద్య చదివితే తమ జాతికి ఎంతో ఉపయుక్తంగా ఉ ంటుందని అభిప్రాయపడ్డారు. అందుకే భద్రాచలంలో ఆదివాసీల న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఆదివాసి యువత త్వరలో దండయాత్రకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పూనెం వెంకటేష్, మోహన్, గొంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలి...

### ఇసుక నిల్వలపై తణిఖీలు చేసి నివేదిక అందజేయాలి.. జిల్లా కలెక్టర్ ప్రియాంక అల...

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి : జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ లెవల్ స్యాండ్ కమిటీ సమావేశంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా చేపట్టవలసిన చర్యలపై మైన్స్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, టిఎస్‌యండిసి, మున్సిపల్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్, రెవెన్యూ, అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గోదావరి, కిన్నెరసాని నదులకు సంబంధించి మండలాల్లో నిర్వహిచబడుచున్న జిల్లాలో గల ఇసుక రీచ్‌లలో ఇసుక లభ్యత, నిల్వలపై సంయుక్త తణిఖీలు చేసి శుక్రవారం నాటికి నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారంలో ఆదేశించారు . పాత రీచ్ లతో పాటు ఇసుకలభ్యతను బట్టి కొత్త రీచ్ లో ఏర్పాటుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని ఆమె తెలిపారు. ఇసుక రీచ్ ల ద్వారా జిల్లాలో ఇసుక రవాణాకు ఇసుక ర్యాంపుల నుండి నియమ నిబంధనలకు అనుగుణంగా ఇసుకను విక్రయించాలన్నారు. జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ఇసుక రీచ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటి మానిటరింగ్ అధికారులు ప్రతిరోజు ఆదేశించారు. ఇసుక రిచ్ చేరుకోవడానికి ఒకే రహదారి ఉండేలా, క్రంచ్ ఏర్పాటు చేయాలన్నారు.రసీదు మరియు దానిపైన స్టాంపు ఉన్న వాహనాలు మాత్రమే రీచ్ లోకి అనుమతించేలాగా చర్యలు చేపట్టాలన్నారు.ఎట్టి పరిస్థితులలో ఇసుక అక్రమ రవాణా జరుగరాదని, ఆ దిశగా పోలీసు, మైనింగ్,



రెవెన్యూ అధికారులు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పటిష్టమైన నిఘా పెడుతూ రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా పూర్తిగా కట్టడి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలకు జరిమానా విధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డీఎస్పీ రెహమాన్, కలెక్టరేట్ పరిపాలనాధికారి గన్య, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ రావు, ఏడి మైన్స్ అధికారి జై సింగ్, భూమి కొలతల శాఖ అధికారి కుసుమకుమారి, డిప్యూటీ పంచాయతీ అధికారి భద్రాచలం గ్రౌండ్ వాటర్, ఏడి బాలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకి చేరుకున్న అంగన్వాడీ కేంద్రం

### భయాందోళనలో బిక్కు బిక్కుమంటూన్న చిన్నారులు రైతు వేదికలో ఆశ్రయం పొందుతున్న పిల్లలు

బోనకల్, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి: బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామంలోని



అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రతిరోజు అంగన్వాడి కి హాజరవుతున్న చిన్నారులకు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు నాడు నిర్మించిన రైతు వేదికలోకి అంగన్వాడి కేంద్రాన్ని తరలించారు.బాగం నాగేశ్వరరావు చిన్నారులకు హార్లిక్స్, పండ్లు అందజేశారు.గది పైపెచ్చులు ఊడి పడుతుండటంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారనీ అంగన్వాడి టీచర్ లక్ష్మి తెలిపారు.అంగన్వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థలో ఉందని,గతంలో పలుమార్లు ఉ న్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు.దీంతో చేసేదేమీ లేక కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు ను ఆశ్రయించగా నాడు వారు నిర్మించిన రైతు వేదికలో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుకోవాలని సలహా ఇచ్చినట్లు చెప్పారు.అంగన్వాడీ భవన మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆళ్లపాడు ఎంపిటిసి పారా శ్రీదేవి భట్టి విక్రమార్కని కోరారు.2019లో సుమారు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో సొంత స్థలంలో ఆయన ఈ వేదికను నిర్మించారు. ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రైతు వేదికను ఆనాడు ప్రారంభించారు. నాటినుండి నేటి వరకు గ్రామ ప్రజలు పలు విధాలుగా ఈ వేదికను ఉపయోగించుకుంటున్నారు.ఇప్పటికైనా సంక్షేమ శాఖా అధికారులు స్పందించి నూతన అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని పిల్లల తల్లిట్లదండ్రులు కోరుకుంటున్నారు.

## ప్రమోషన్ల కు వయస్సు 50 సంవత్సరాలు పెంచాలి

### - పదో తరగతి ఆధారంగానే అంగనవాడి టీచర్ పోస్టులు ఇవ్వాలి. - సిఐటియు డిమాండ్, కలెక్టరేట్ వద్ద ధర్నా.

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి

అంగన్వాడి హెల్పర్స్ కు పాత పద్ధతి మాదిరిగానే ప్రమోషన్లకు వయస్సును 50 సంవత్సరాలు పెంచాలని టీచర్లకు ప్రమోషన్ కు పదవ తరగతి ఆధారంగానే ప్రమోషన్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ య(సిఐటియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి హెల్పర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడి హెల్పర్లు గత 50సంవత్సరాల నుండి అంగన్వాడి రంగంలో హెల్పర్లుగా విధులు నిర్వహిస్తున్నారని వారి ప్రమోషన్ల సందర్భంగా వయసు 50 సంవత్సరాలుగా ఉండేదని ప్రస్తుతము దానిని 45 సంవత్సరాల మార్చాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అలాగే టీచర్ల ప్రమోషన్ కోసం వారికి విద్య గతంలో 10వ తరగతి పాస్ అయితే సరిపోతుందని ప్రస్తుతము వారి చదువును ఇంటర్ డిగ్రీ పాసైతేనే ప్రమోషన్ కల్పించే దానికోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని విర్మించుకోవాలని పాత పద్ధతి లోనే వారి ప్రమోషన్



కల్పించాలని అలాగే గత 50 సంవత్సరాలు కాలం నుండి పనిచేస్తున్న అంగన్వాడీ హెల్పర్లు కానీ టీచర్లు కానీ వారు రిటైర్మెంట్ కానీ వివిధ కారణాలతో మరణించిన సందర్భంలో వారి కుటుంబంలో వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండు నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న ఇంటి అద్దెలు వివిధ రకాల బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా అదనపు కలెక్టర్కు ఐ సి డి స్ జిల్లా ప్రాజెక్టు అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి కోటేశ్వరి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పిన్నింటి రమ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు పాపారాణి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కిష్టయ్య బంజరు సమస్యలపై వినతి

### సానుకూలంగా స్పందించిన డాక్టర్ మట్టా సంతోషం వ్యక్తం చేసిన పసుపులేటి

కల్లూరు ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి) : మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పసుపులేటి శ్రీనివాసరావు తన సొంత గ్రామమైన కిష్టయ్య బంజరు గ్రామానికి గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ను సోమవారం సత్తుపల్లి తన నివాసంలో కలిసి గ్రామ సమస్యలు గురించి మట్టా కు వివరించడం జరిగిందని,సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చేస్తానని,పసుపులేటి శ్రీనివాసరావుకు,తోట సుబ్బారావు కు డాక్టర్ మట్టా హామీ ఇవ్వడం జరిగిందని పసుపులేటి తెలిపారు. శ్రీనివాసరావు,సుబ్బారావు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## పల్స్‌పోలీయో విజయవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ఫిబ్రవరి,26 : మార్చి 3వ తేదీన జిల్లాలో పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 0%--%5 సంవత్సరాల వయస్సు చిన్నారులకు మార్చి 3వ తేదీ వేయనున్న పల్స్‌పోలీయో ఇమ్యునైజేషన్ ఏర్పాట్లపై సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 92,511 మంది 0%--%5 సంవత్సరాల లోపు చిన్నారులను



గుర్తించడం జరిగిందని, మార్చి 3వ తేదీన వీరందరికి పల్స్‌పోలీయో ఇమ్యునైజేషన్ కొరకు 4984 మంది సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 30 అర్బన్ ప్రాంతాల్లో 252, రూరల్ ప్రాంతాల్లో 843, ట్రైబల్ ప్రాంతాల్లో 151 మొత్తం 1246 కేంద్రాలు, 70 మొబైల్ పాయింట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటితో పాటు బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, జనసమూహాలు అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలీయో చుక్కలు వేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యూన్కైజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి రోజు ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డా ॥సుబ్బారావు, డా ॥సైదులు, డా ॥ప్రమీల, డాక్టర్ ప్రశాంత్, జిల్లా పరిషత్ సి.ఇ. వినోద్, డి.ఇ.ఓ. సోమశేఖర్ శర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ సత్యనారాయణ, ఎస్.ఇ. ట్రాన్సకో సురేందర్, బి.సి.వెల్ఫేర్ అధికారి జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

ఖమ్మం ఫిబ్రవరి,26:ప్రజా జ్యోతి

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ పదవ




తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై విద్యాశాఖ ఇతర శాఖల జిల్లా అధికారులుతో జిల్లా కో%--%ఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని, జిల్లాలో మొత్తం 70 పరీక్షా కేంద్రాలలో 36578 మంది విద్యార్థులు పరిక్షలు వ్రాయనున్నారని అన్నారు. అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఇందుకోసం జిల్లాలో 97 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలో సి.సి.కేమేరాల నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. మారుమూల గ్రామాలనుండి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయా రూట్లలో అవసరమైన బస్ లను నడపాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, అలాగే పరీక్షా సమయం పూర్తీ అయినా తరువాతనే విద్యార్థులను బయటకు పంపాలన్నారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలో అనుమతించరాదనీ సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలనీ ఆదేశించారు. పటిష్ట బందోబస్తు మధ్యన ప్రశ్న, జావాబు పత్రాలను సంబంధిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పరీక్షా సమయాలలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలనీ అన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలను నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా ॥సుబ్బారావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వినోద్, డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకర్, ఏసిపి సాంబయ్య, వైరా, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్లు సి.హెచ్.వేణు, రవిబాబు, పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ బి.రవికుమార్, ఆర్‌టిసి డివిజనల్ మేనేజర్, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

